జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 152 విశాఖపట్నం | శనివారం 04 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00

## వర్సిటీ విద్యార్థులకు తొలివిడత..

# నగదును జమ చేసిన జగన్



తాడేపల్లి (అమరావతి) : అంతర్జాతీయ స్థాయిలో టాప్-200 వర్సిటీల్లో ఉచిత ఉన్నత విద్య అడ్మిషన్లు పొందిన 213 మంది విద్యార్థులకు మొదటి విడతలో సాయంగా రూ. 19.95 కోట్లను బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లోకి డబ్బులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుక్రవారం జమ చేశారు. అర్హులైన విద్యార్థులందరికీ జగనన్న విదేశీ విద్యా దీవెన కింద నిధులను ప్రభుత్వం అందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు ఉచిత విదేశీ విద్యను అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మాట్లాడుతూ.. జగనన్న విదేశీ విద్యా దీవెన రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం అన్నారు. మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. పేద విద్యార్థులు ప్రపంచంలోనే టాప్ వర్సిటీల్లో చదువుకునే అవకాశం కల్పించామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల పేద విద్యార్థులకు అవకాశం ఇచ్చామని తెలిపారు. పేదల చదువుకు పేదరికం అడ్డుకాకూడదన్నారు. పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువేనని అన్నారు. విదేశీ వర్సిటీల్లో 213 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారని తెలిపారు. వీరికి తొలివిడతగా రూ. 19.95 కోట్ల సాయం అందిస్తున్నామని సిఎం తెలిపారు. ప్రపంచ వేదికపై దేశం, ఆంధ్ర రాష్ట్ర జెండా ఎగురవేయాలని, మన పిల్లలు ప్రపంచ స్థాయిలో రాణించాలని జగన్ ఆకాక్షించారు. విద్య మీద పెట్టే ప్రతి పెట్టుబడి కూడా మానవ వనరుల మీద పెట్టినట్టేనన్నారు. మహాత్మ గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, అంబేద్కర్ వంటి వాళ్లు పెద్ద యూనివర్శిటీల నుంచి వచ్చినవారేనని, అందుకే పిల్లలు చదువుకునేలా అడుగులు వేయిస్తున్నామని సిఎం తెలిపారు. గతంలో కేవలం రూ. 10లక్షలు మాత్రమే ఇచ్చేవారనీ, 2016-17కి సంబంధించి రూ. 300 కోట్లు బకాయిలు పెట్టారని సిఎం జగన్ తెలిపారు.

ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా రూ. 1.25 కోట్లు, మిగిలిన విద్యార్థులకు గరిష్టంగా రూ.కోటి వరకు సాయం అందిస్తున్నామని తెలిపారు. ట్యూషన్ ఫీజు వందశాతం రీయింబర్స్‌మెంట్స్ ఇస్తున్నామన్నారు. ఎవరికైనా ఇబ్బంది ఉంటే సీఎంఓలో అధికారులు అందుబాటులో ఉంటారనీ, ఇబ్బంది ఉంటే వెంటనే కాల్ చేయాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారు.

# అదానీపై చర్చకు నో ..

## సోమవారానికి వాయిదా పడిన పార్లమెంట్




న్యూఢిల్లీ : అదానీ వ్యోసంపై చర్చ జరపాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌తో పార్లమెంట్ అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ ఆరోపణలపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దాంతో సోమవారం వరకు ఉభయ సభలు వాయిదా పడ్డాయి. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ లేదా సిజెఐ నేతృత్వంలోని కమిటీతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల నినాదాలతో మొదట ఉభయ సభలను మధ్యాహ్నం వరకు వాయిదా పడ్డాయి. మధ్యాహ్న తర్వాత కార్యాకలాపాలు తిరిగి ప్రారంభమైనప్పటికీ..ప్రతిపక్షాలు అదే డిమాండ్ వినిపించాయి. దీంతో ఎలాంటి చర్చ లేకుండానే పార్లమెంట్ సోమవారానికి వాయిదా పడింది.



## పాక్ డ్రోన్‌ను కూల్చివేసిన బీఎస్‌ఎఫ్ దళాలు

న్యూఢిల్లీ : పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలో భారత భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్తాన్ డ్రోన్‌ను బీఎస్‌ఎఫ్ దళాలు కూల్చివేశాయి. ఆ డ్రోన్ ద్వారా పంపిన మాదక ద్రవ్యాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో అమృత్‌సర్ జిల్లాలోని కక్కర్ గ్రామ సమీపంలో డ్రోన్ సంచరిస్తున్న శబ్దం వినిపించింది. దీంతో బీఎస్ఎఫ్ దళాలు అప్రమత్తమయ్యాయి. పాక్ నుంచి భారత్‌లోకి ప్రవేశించిన ఆ డ్రోన్‌ను బలగాలు కూల్చేశాయి. డ్రోన్‌తో పాటు 5 కిలోల హెరాయిన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో బలగాలు ఇతర ఏజెన్సీలను అప్రమత్తం చేశాయి.

# ముగిసిన కె.విశ్వనాథ్ అంత్యక్రియలు



హైదరాబాద్: సంప్రదాయాల ప్రకారం దర్శకుడు కె. విశ్వనాథ్ అంత్యక్రియలు ముగిశాయి. పంజాగుట్ట శ్మశానవాటికలో కుటుంబసభ్యులు, అభిమానులు, సినీ ప్రముఖుల సమక్షంలో అంతిమ సంస్కారాలు పూర్తయ్యాయి. కనసారిగా విశ్వనాథ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చారు. అంతకుమందు ఫిలిం చాంబర్ లో విశ్వనాథ్ పార్థీవదేహానికి అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. అభిమానులు పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొని తుది వీడ్కోలు పలికారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విశ్వనాథ్.. అపోలో ఆస్పత్రి లో గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తిపేరు కాశీనాధుని విశ్వనాథ్.) గుంటూరు జిల్లా రేపల్లె మండలం పెదపులివర్రు గ్రామం ఆయన స్వస్థలం. 1930 ఫిబ్రవరి 19న కాశీనాధుని సుబ్రహ్మణ్యం, సరస్వతమ్మ దంపతులకు విశ్వనాథ్ జన్మించారు. కె.విశ్వనాథ్‌కు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు.తెలుగు చిత్ర రంగంలో విశ్వనాథ్‌ది విలక్షణ పాత్ర. తెలుగు చిత్ర పరిశ్రమకు గౌరవాన్ని తీసుకొచ్చిన ఆయన.. 50కి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన దర్శకత్వం వహించిన శంకరాభరణం చిత్రాన్ని కొలమానంగా తీసుకుని సినీ పరిశ్రమలో 'శంకరాభరణం' కంటే ముందు, ఆ తర్వాత చిత్రాలుగా విశ్లేషించడం ఆయన ప్రతిభకు నిదర్శనం.

### విశ్వనాథ్‌గారు.కళాతపస్విగా శాశ్వతంగా నిలిచిపోతారు: జగన్..

విశ్వనాథ్‌గారు కళాతపస్విగా శాశ్వతంగా నిలిచిపోతారన్నారు సీఎం జగన్. ప్రముఖ దర్శకుడు కళాతపస్వి,




పద్మశ్రీ కె.విశ్వనాథ్ మరణం పట్ల ముఖ్యమంత్రి జగన్ సంతాపం తెలిపారు.విశ్వనాథ్‌గారి మరణం తీవ్ర విచారానికి గురిచేసింది.తెలుగు సంస్కృతికి, భారతీయ కళలకు నిలువుటద్దం విశ్వనాథ్‌గారని తెలిపారు..ఆయన దర్శకత్వంలో రూపుదిద్దుకున్న చిత్రాలు తెలుగు సినీరంగానికి అసమాన గౌరవాన్ని తెచ్చాయి. తెలుగువారి గుండెల్లో కళాతపస్విగా శాశ్వతంగా నిలిచిపోతారని వెల్లడించారు.ఇక అటు కె.విశ్వనాథ్ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం తెలిపారు. అతి సామాన్యమైన కథను ఎంచుకొని తన అద్భుతమైన ప్రతిభతో.. వెండి తెర దృశ్య కావ్యంగా మలిచిన అరుదైన దర్శకుడు కె.విశ్వనాథ్ అని సీఎం కేసీఆర్ కొనియాడారు. గతంలో కె.విశ్వనాథ్ గారి ఆరోగ్యం బాగాలేనప్పుడు వారి ఇంటికి వెళ్లి పరామర్శించానని, ఆ సమయంలో సినిమాలు, సంగీతం, సాహిత్యంపై తమ మధ్య జరిగిన చర్చను సీఎం గుర్తు చేసుకున్నారు.

## వివేకా హత్య కేసు..

# సీబీఐ ముందుకు జగన్ ఓఎస్డీ



కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి సీబీఐ విచారణ కొనసాగుతోంది. తాజాగా ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి సీబీఐ ఎదుట హాజరయ్యారు..అవినాష్ రెడ్డి ఫోన్ కాల్ డేటా ఆధారంగా గతంలో కృష్ణ మోహన్ రెడ్డితో పాటు వైఎస్ భారతి ఇంట్లో పనిచేసే నవీన్‌కు సీబీఐ నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలో కడప కేంద్ర కారాగారంలో సీబీఐ విచారణకు ఈరోజు వీరిద్దరూ హాజరయ్యారు. ఈ నెల 28న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని నాలుగున్నర గంటలపాటు విచారించిన సీబీఐ.. ప్రధానంగా ఆయన కాల్‌డేటాపై ఆరా తీసింది. నవీన్ అనే వ్యక్తి పేరిట ఉన్న మొబైల్ నంబర్‌కు అవినాష్ ఎక్కువగా కాల్ చేసి మాట్లాడినట్లు దర్యాప్తులో గుర్తించింది. ఈ నేపథ్యంలో అతనితో పాటు కృష్ణ మోహన్ రెడ్డి సీబీఐ నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే ఈ కేసులో నిందితులుగా ఉన్న ఎర్రగంగిరెడ్డి, అప్రూవర్‌గా మారిన డ్రైవర్ దస్తగిరి, రిమాండు ఖైదీలుగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, సునీల్‌యాదవ్‌లను ఫిబ్రవరి 10న విచారణకు హైదరాబాద్‌కు రావాలని సీబీఐ నోటీసులిచ్చిన విషయం తెలిసిందే.




# అయోధ్యలో హై అలర్ట్..!

## రామజన్మభూమి కాంప్లెక్స్‌కు బాంబు బెదిరింపు..

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామ మందిర నిర్మాణం శరవేగంగా సాగుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి పనులు పూర్తి చేసి.. భక్తులకు శ్రీరాముడి దర్శన భాగ్యం కల్పిస్తామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో రామజన్మభూమి కాంప్లెక్స్‌కు తాజాగా బాంబు బెదిరింపు రావడం కలకలం రేగుతోంది. రామజన్మభూమి కాంప్లెక్స్‌ను పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి తనకు బెదిరింపు కాల్ చేసినట్లు స్థానికంగా ఉన్న ఓ వ్యక్తి పోలీసులకు తెలిపాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. అయోధ్య పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అయోధ్యలోని రాంలాలా సదన్‌కు చెందిన మనోజ్ కుమార్ ప్రస్తుతం ప్రయాగ్‌రాజ్‌లో నివాసముంటు న్నాడు. ఈ క్రమంలో గురువారం మనోజ్‌కు ఓ వ్యక్తి బెదిరింపు కాల్ చేశాడు. మరికొన్ని గంటల్లో శ్రీరామ జన్మభూమి ఆలయాన్ని బాంబుతో పేల్చేస్తామని బెదిరించి కాల్ పెట్టేశాడు. దీంతో భయాందోళనకు గురైన మనోజ్.. ఈ విషయాన్ని వెంటనే పోలీసుల దృష్టికి తీసుకెళ్లాడు.మరోవైపు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు



ప్రారంభించినట్లు అయోధ్య పోలీసులు తెలిపారు. కాల్ ట్రాకింగ్ ఆధారంగా దుండగుడిని గుర్తించి త్వరలోనే అరెస్ట్ చేస్తామని వెల్లడించారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు చెప్పారు. బెదిరింపు కాల్ నేపథ్యంలో అయోధ్యలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఆలయ సముదాయం చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు.

# భారత్ జోడో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర

## గుమ్మడిదొడ్డి గ్రామంలో ప్రారంభం.. మరోతి శివ గణేష్



గోకవరం ప్రజా పాలన ఫిబ్రవరి 3:అఖిలభారత కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 3500 కిలోమీటర్ల భారత్ జోడో పాదయాత్ర పూర్తి చేసిన సందర్భంగా దానికి కొనసాగింపుగా కులమత వర్ణ లింగ బేధాలు లేని సమగ్ర సమైక్య భావాన్ని ప్రతి భారతీయుడిలో పెంపొందించే శ్రీ రాహుల్ గాంధీ గారి ఆలోచనలను ప్రచారం చేసే భారత్ జోడో ఇంటింటికి కాంగ్రెస్ పాదయాత్ర కార్యక్రమం జగ్గంపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ ఆధ్వర్యంలో మండలం గుమ్మడిదొడ్డి గ్రామంలో స్థానిక సత్యనారాయణ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం పార్టీ కరపత్రాలను పంచుతూ భారత్ జోడో ఇంటింటికి కాంగ్రెస్ పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రివర్యులు గౌరవ ఎం ఎం పల్లంరాజు పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు చేయి చేయి కలుపుదాం అనే నినాదంతో భారత్ జోడో ఇంటింటికి కాంగ్రెస్ పాదయాత్రలి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమిష్టి కృషితో సంపూర్ణం చేస్తామని తెలియజేశారు. ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో శివ గణేష్ మాట్లాడుతూ సుమారు 30 కిలోమీటర్ల రేడియస్ ప్రాంతం లో మూడు లక్షల మంది ప్రజల ఆరోగ్యాలను హరించే గుమ్మాళ్ళ దొడ్డి గ్రామంలో నిర్మించ తలపెట్టిన వాయు జల కాలుష్యకారక ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయవలసిందిగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ వారికి ఫిర్యాదు చేసిన యక్నాల్డ్జ్మెంట్ పోస్టల్ కార్డ్స్ ను బహిర్గతం చేసి అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నట్టు తెలియజేశారు సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన పరిశ్రమ నిర్మాణానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ప్రతిరోజు 154 టన్నుల కార్బన్డయాక్సైడ్ (పదివేల వంటగ్యాస్ సిలిండర్లతో సమానం) ఉత్పత్తికి మరియు తొమ్మిది లక్షల 25 వేల లీటర్ల కాలుష్య జలాలను ఫ్యాక్టరీ నుండి బయటకు విడుదల చేసేదానికి ఇచ్చిన అనుమతి పత్రాలను గ్రామ పెద్దలు విద్యావంతులకు అందజేశారు. అనుమతి పత్రాలను పరిశీలించి ప్రజలందరూ పరిశ్రమ నిర్మాణం నిలుపుదల చేయడానికి ఉద్యమించి తమ ఆరోగ్యాలను తామే కాపాడుకోవాలని అభ్యర్థించారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణకు అవసరమైతే పలుమార్లు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారికి హ్యూమన్ రైట్స్ వారికి ఫిర్యాదు చేస్తామని, న్యాయం జరగని పక్షంలో హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసి ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని అడ్డుకుంటామని ప్రజాక్షేత్రంలో ప్రమాణం చేస్తున్నానని శివ గణేష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో వరునగా శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు. గుర్రాల రత్నజీ రావు, అవనరాల వెంకటాచల సుధాకర్, డాక్టర్ నక్క సత్యనారాయణ, బోల్లం బాపిరాజు, కొండ శ్రీను, కోలపర్తి వీర వెంకట రావు, పిల్లి నాగేశ్వరరావు, మాసారపు అప్పారావు, కాటేజయ మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో 12 మంది విద్యార్థులకు జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ఒక కోటి 11 లక్షల 84 వేల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్: జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

మచిలీపట్నం : ప్రజాపాలన ఫిబ్రవరి 03జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా విదేశీ సంస్థలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను పూర్తి చేయడానికి ఇష్టపడే విద్యార్థుల ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాలలో నాలుగు సమాన వాయిదాల రూపం లో రీయింబర్స్ చేస్తుందని, కృష్ణా జిల్లాలో 12 మంది విద్యార్థులకు ఒక కోటి 11 లక్షల 84 వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి శుక్రవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి కృష్ణా జిల్లా కలెక్టరేట్ వి సి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్




బాషా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జమలమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిక అధికారిణి కె. సరస్వతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం. ఫణి ధూర్జటి, బీసీ వెల్ఫేర్ డిడి లక్ష్మీ దుర్గా తదితరులు పాల్గొన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు ప్రాంతానికి చెందిన రాళ్లపల్లి విజయకుమార్ ఇళ్లకు కిటికీలను అమర్చడం, ఇంటి సీలింగ్ పనులు చేసే సాధారణ మధ్యతరగతి కుటుంబీకుడు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం గూర్చి విద్యార్థిని తల్లి రంగవల్లి మాట్లాడుతూ తమ కుమార్తె భావన దుర్గ అమరావతిలోని ఎస్ ఆర్ ఎన్ యూనివర్సిటీలో బీఎస్సీ బయాలజీ చదివిందని ఆమెకు సైన్స్ విభాగంలో యూనివర్సిటీ టాప్ ర్యాంకర్ గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించిందన్నారు. పాప తన స్నేహితుల ద్వారా జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం గూర్చి తెలుసుకుందని వందలోపు ర్యాంకు వచ్చినవారు విదేశాల్లో చదువుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలుసుకొని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుందని తెలిపింది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యూనివర్సిటీలో 8వ ర్యాంకు పొందిన యునైటెడ్ కింగ్డమ్ లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్ లో ఉన్నత చదువు చదువుకునేందుకు సీటు వచ్చిందని చెప్పారు. అంతే కాకుండా మా పాపకు 100 శాతం ఫీజు రియంబర్స్మెంట్ రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మా పాప ఆశను ఆశయాన్ని జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా పొందగలగడం ఎంతో సంతోషమని తమలాంటి మధ్యతరగతి పేద వారి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పించిన ఈ అవకాశం పట్ల తాము జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని ఆమె తెలియజేశారు. మచిలీపట్నానికి చెందిన తమ్మన రాధిక మాట్లాడుతూ తన కుమారుడు అఖిల్ కేరళలోని అమృతా యూనివర్సిటీలో బీటెక్ చదివాడని, అక్కడ మొదటి సంవత్సరం లోనే జర్మనీలోని రోబో కాంపిటేషన్ లో పాల్గొని ఎనిమిదో స్థానం దక్కించుకున్నాడన్నారు ఆ తర్వాత యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్లో ఇంటెన్షిప్ చేశాడని, మంచి ర్యాంకు సాధించిన అఖిల్ జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా ఇప్పుడు అమెరికాలోని అట్లాంట రాష్ట్రంలో జార్జియా టెక్ యూనివర్సిటీలో ఈసీ లో జాయిన్ అయ్యాడని ఆమె చెప్పారు. తన బిడ్డను ప్రోత్సహించి ప్రభుత్వం ఎంత ఆర్థిక సహాయం చేయడం వల్ల ఉన్నత చదువులు చదవడానికి అవకాశం దక్కిందని ఇంతటి మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తమ్మన రాధిక చెప్పారు. సరస్వతి ఉంటే లక్ష్మీదేవి అనుగ్రహం ఉండదని గతంలో అనుకునే వారిని కానీ, జగనన్న చేసిన మహోపకారం వల్ల తమలాంటి పేద మధ్యతరగతి ప్రజలు ధైర్యంగా తమ బిడ్డలను ఉన్నతమైన చదువులు చదివించుకునే భాగ్యం దక్కిందన్నారు.

## సదరం సర్టిఫికెట్ ఇచ్చే.. డాక్టర్ సారు.. కనికరం చూపలేదు.!

**పడిగాపులు పడి అవస్థలు పడిన దివ్యాంగులు, వైద్యశాలలో ఉన్నా, అర్జెంట్ ఆపరేషన్కు వెళ్లారన్న సిబ్బంది**



చీరాల,ఫిబ్రవరి 03, ప్రజా పాలన : చీరాల ఏరియా వైద్యశాలలో, సదరం క్యాంపుకు హాజరైన దివ్యాంగులు, సదరం సర్టిఫికెట్ మంజూరు చేసే డాక్టర్ రాకపోవడంతో, నానా అవస్థలు పడ్డారు. వైద్యశాలలో ఏర్పాటుచేసిన డ్యూటీ చార్ట్ బోర్డు లో, సంబంధిత వైద్యుడు హాజరైనట్లు ఉండగా,




వస్తారని ఉద్దేశంతో, దూర ప్రాంతాల నుండి సర్టిఫికెట్ కోసం వచ్చిన, దివ్యాంగులు, వారి సహాయ కులు పడిగాపులుకాశారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు కూడా సంబంధిత వైద్యుడు రాకపోవడంతో, ఆకలితో కడుపులో కాలుతూ, బయటకు వెళితే మళ్ళీ డాక్టర్ వస్తారేమో అని, నిరీక్షిస్తూ నరకయాతన అనుభవించారు. సహజంగా ఓపి 12 గంటల సమయం తర్వాత, సదరం సర్టిఫికెట్లు ఇచ్చే ప్రక్రియను డాక్టర్ పర్యవేక్షిస్తుంటారు. కేవలం వారంలోని మంగళ, శుక్రవారాలలో మాత్రమే, సదరం సర్టిఫికెట్లు మంజూరు చేసే క్యాంప్ నిర్వహిస్తారు. ముందు గానే ఆన్లైన్లో స్లాట్లు, బుక్ చేసుకొని ఆ తేదీ కి, సుదూర ప్రాంతాల నుండి కూడా హాజరవుతూ ఉంటే, వైద్యుడు సకాలంలో అందుబాటులో లేక, దివ్యాంగులతో పాటు, వారి సహాయకులు కూడా, నానా అవస్థలు పడ్డారు. సంబంధిత వైద్యుడు వైద్యశాలలోనే ఉన్నారని,అర్జెంటు ఆపరేషన్ ఉంటే, డాక్టర్ ఆపరేషన్ చేస్తున్నారని వైద్య సిబ్బంది చెప్పటం గమనార్హం. ఇటువంటివి పునరావృతం కాకుండా, వైద్యశాల సూపరింటెంట్ లేదా సంబంధిత ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


# జగనన్నతోనే జన సంక్షేమం

**వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు**

చీరాల, ఫిబ్రవరి 03, ప్రజా పాలన : జన సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని, వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధిపథంలో పరుగులు తీస్తుం దని, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కరణం.వెంకటేష్ బాబు అన్నారు. చీరాల మున్సిపల్ పరిధిలో 8వ వార్డులోని ఏఆర్ నగర్ సచివాలయం పరిధిలో,జరిగిన గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో, వైసిపి ఇంచార్జి వెంకటేష్ పాల్గొని, సచివాలయ సిబ్బంది, వా



లంటీర్లు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రజలతో మమేకమై జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, లబ్ది దారులకు చేరినాయో, లేదో, అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గడపగడపకు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, సంబం ధిత అధికారులతో మాట్లాడి, అక్కడికక్కడే పరిష్కరించారు. అప్పటికప్పుడు పరిష్కారం కాని సమస్యలను, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. తొలుత గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసిన, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ కు, మున్సిపల్ కో – ఆప్షన్ సభ్యురాలు షేక్.ఫాతిమా, 8వ వార్డు వైసిపి ఇంచార్జ్ షేక్ మహిమూద్, వైసిపి నాయకులతో కలిసి భారీ గజమాల వేసి, పూలజల్లు కురిపిస్తూ,ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,మునిసిపల్ కమిషనర్ ఐసయ్య,కో–ఆప్షన్ సభ్యురాలు షేక్ ఫాతిమా,8 వ వార్డు ఇంచార్జీ షేక్ మహిమూ ద్,చిరంజీవి మాస్టర్, షేక్ కబీర్, అమీర్, షేక్ అబ్దుల్ సలాం, బాజీ, సామ్యేల్, ఇలీయాజ్, అల్లాబక్షు , బుడే, బషీర్, బుజ్జి, కాసిమ్, సూరి, రామకృష్ణ, చీరాల ఆర్ బి కె ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి, వేటపాలెం ఆర్ బి కె ఛైర్మన్ పల్లప్రోలు శ్రీనివాస రావు, మల్లెల లలిత, గోలి స్వాతి, మించాల సాంబశివ రావు, కలవకూరి యానాది రావు, చీమకుర్తి బాలకృష్ణ, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, కోలా శివ, సల్లూరీ అనిల్, మల్లీ హరీష్, షేక్ రియాజ్, షేక్ సుభాని, కళ్యాణం విజయ్ ప్రకాష్, సిక్కా సురేష్, కట్ట చంద్ర, మల్లీ రామకృష్ణ, కాగితాల ప్రకాష్, గుంటూరు మాధవరావు, హచ్ రమేష్, మల్లెల రాజశేఖర్, డొక్కా ప్రవీణ్, వాసిమల్ల బ్రదర్స్, యాతం క్రాంతి, యాతం మేరీ బాబు, నూనె చంద్ర, గోలి గంగాధర్,జంగా ప్రేమ్ కుమార్, షేక్



మస్తాన్, మచ్చా సువార్త, కజ్జీ, సజ్జ పవన్,జంగిలీ రాముడు, గడ్డం శ్రీను, కట్ట గంగయ్య, అందే కృష్ణ, ఖాదర్, జమ్మి ప్రసాద్ రెడ్డి, బొమ్మిడి నాగరాజు, పసుపులేటి కోటయ్య, కత్తుల దుర్గారావు,మునిసిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం: ఎమ్మెల్యే చంటిబాబు



గోకవరం ప్రజా పాలన ఫిబ్రవరి 3.: సమస్యలు పరిష్కారం కోసమే గడపగడపకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు. శుక్రవారం గోకవరంలో గడపగడపకు వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గోకవరంలో నిర్మాణం పూర్తి కాకుండా నత్త నడకన సాగుతున్న ప్రభుత్వాసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే చంటిబాబు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనులను త్వరితగతంగా పూర్తి చేయాలని కాంటాక్ట్ సిబ్బంది ఆయన ఆదేశించారు అనంతరం ఎమ్మెల్యే చంటిబాబు వెలమపేట, ఒంటరి పేటలో పర్యటించి స్థానికు కావలసిన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గోకవరం గ్రామస్తులకు ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా మంచినీటి సరఫరా చేస్తానని గ్రామంలో అన్ని విధుల్లోనూ సిమెంట్ రోడ్లు , డ్రెయిన్లు నిర్మాణం చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ఆయన ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ వరసాల ప్రసాద్ కర్రీ సూరారెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ బడ్జెట్లో చేనేతలకు నిధులు పెంచాల్సిందే..: డిమాండ్ చేసిన జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు



చీరాల, ఫిబ్రవరి 03, ప్రజా పాలన : నూలు, రంగుల రేట్లు పెరిగిపోయి, చేనేత రంగం సంక్షోభంలో ఉన్న తరుణంలో,అండగా ఉండి, ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు, బడ్జెట్లో కేటాయింపు ను, గతం కన్నా తగ్గించడం దారుణమని, తక్షణం బడ్జెట్లో కేటాయింపులు పెంచేలా పున సమీక్షించాల్సిందేనని, జాతీయ చేనేత ఐక్యవేదిక బాపట్ల జిల్లా అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. జాతీయ చేనేత ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున రావు ఆదేశానుసారం, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నీలూరి రుషింగప్ప సూచనలను అనుసరించి, బాపట్ల జిల్లా జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు అధ్యక్షతన, చీరాల మండలం ఈపూరు పాలెం లో, చేనేత ఐక్య వేదిక బాపట్ల జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత ఐక్యవేదిక బాపట్ల జిల్లా అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో, చేనేతలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బడ్జెట్ కంటే ఈ బడ్జె ట్లో కేటాయింపులు తగ్గించటాన్ని జాతీయ చేనేత ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చేనేత కార్మికు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరే కం విధానాల వల్ల నూలు రేట్లు, రంగుల రేట్లు విపరీతంగా పెంచడం వల్ల, చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభం ఎదుర్కొంటుంద న్నారు. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వానికి, చేనేతలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అండగా ఉండి, ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం, చేనేత వర్గాలను చిన్నచూపు చూసి, బడ్జెట్లో కేటాయింపులు తగ్గించడం దారుణమన్నారు. ఇది పేద ప్రజల గొంతు కోయటమేనని విమర్శిం చారు. పార్లమెంట్ ప్రతినిధులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపీలు, త్వరలో జరగనున్న పార్లమెంటు సమావేశాలలో, రాష్ట్రంలో ఉన్న 25 మంది ఎంపీలు, ఈ అంశాన్ని లేవనెత్తి చేనేతలకు బడ్జెట్లో నిధులు పెంచేలా, ప్రజల్లో ప్రజా ప్రతినిధుల పట్ల నమ్మకం, విశ్వాసం పెంచుకునేలా, పోరాడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జాతీయ చేనేత ఐక్యవేదిక బాపట్ల జిల్లా అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు తో పా–టు,జిల్లా ఉపాధ్యక్షులు కొప్పు రంగారావు, చేనేత నాయకులు గుద్దంటి సుబ్బా రావు, సాధు లక్ష్మయ్య, గద్దె బాబురావు, ఎం. రమణయ్య, దామర్ల శ్రీను, ఎం. శ్రీను, దామ ర్ల విజయ్, వెంకటరమణ, తది తర చేనేత ఐక్య వేదిక ప్రతిని ధులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న జియో బైక్ ర్యాలీ



చీరాల, ఫిబ్రవరి 03, ప్రజాపాలన : వినియోగదారులందరూ, 5 జి సేవలను సద్వినియోగం చేసుకోవా లని,టెలికం సంస్థ రిలయన్స్ జియో చీరాల మేనేజర్ సాంబశివరావు, డిప్యూటీ మేనేజర్ కిరణ్ కుమార్ లు కోరారు. టెలికం సంస్థ రిల యన్స్ జియో చీరాల లో, కొత్తగా 5జీ సేవలను ప్రారంభించారు. కొత్తగా తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 31 నగరాలలో, 5జీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దేశ వ్యాప్తంగా ప్రస్తు తం 225 కేంద్రాల్లో, కస్టమర్లు జియో 5జీ సర్వీసులను వినియోగించుకుంటున్నారు. ఈ సందర్భంగా చీరాలలో జియో బృందం వారు నిర్వ హించిన బైక్ ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ ర్యాలీ లో మేనేజర్ సాంబశివరావు, డిప్యూటీ మేనేజర్ కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ, విని యోగదారులందరూ, 5జీ సేవలను వినియోగించుకోవాలని, 5జి సేవల ప్రత్యేకతలను, ఆధునాతన పరిజ్ఞానంతో, అందించే సేవలను వివరిం చారు. కార్యక్రమంలో టెలికాం సంస్థ రిలయన్స్ జియో బృంద సభ్యులు పాల్గొన్నారు.

## మల్లేపల్లి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కళ్యాణమహొత్సవం, అన్నసమారాధన కార్యక్రమాలు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామిఅమ్మవార్ల కల్యాణమహొత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక పురోహితులు బ్రహ్మశ్రీ చింతా అరుణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహొత్సవం అంగ రంగవైభవంగా నిర్వహించారు. కళ్యాణ వేదిక వద్ద పండిత సంవాదం అనంతరం కళ్యాణ మహొత్సవం నిర్వహించడం జరిగింది. అనంతరం మరుసటి రోజు గురువారం ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఆలయ కమిటీ, గ్రామస్తుల సహకారంతో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లేపల్లి, ఉప్పలపాడు, సుబ్బయమ్మపేట, బొర్రంపాలెం గ్రామాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొని అన్నసమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## టిడిపిలో ఉంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనడం హాస్యాస్పదం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. :ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గత నుండి ఆ పార్టీలో ఉంటూ ఇప్పుడు తాజాగా మళ్లీ అదే పార్టీలోకి చేరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనడం హాస్యస్పదంగా ఉందని ఆ పార్టీ నాయకులు ఖండించారు. ధర్మవరం గ్రామంలోని నిన్న జరిగిన తెలుగుదేశం పార్టీ సమావేశంలో ఆ పార్టీ నాయకులు ఆ పార్టీ ఇంచార్జి వ్యవహరించిన శైలి దురదృష్టకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ మారిశెట్టి శివకుమార్ అధ్యక్షతన జరిగిన వైకాపా నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎప్పటినుండో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న తమ నాయకులు, కార్యకర్తలు ఉండగా గతం నుండి టిడిపిలో ఉంటూ పనిచేసిన వారిని తీసుకువచ్చి పసుపు కొండువా వాళ్ళని కప్పి మళ్లీ టిడిపిలోకి ఆహ్వానించుకొని వారు వైసిపి 80 కుటుంబాలని చెప్పుకొని పేపర్లో రాయించుకోవడం సిగ్గుచేటని, నిన్న పార్టీలో జాయిన్ అయినా వారు ఎవరైతే ఉన్నారో కనీసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం కూడా లేదని వైసీపీ నాయకులు అన్నారు. పార్టీ కోసం ఆది నుండి కష్టపడి పనిచేస్తున్న తాముకు తెలియకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోఎప్పుడుకొనసాగారోఅర్ధంకావడం లేదన్నారు.

## మాజీ సర్పంచ్ వెంకట జగ్గారావుకు సతీవియోగం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట మాజీ సర్పంచ్ ఇనుగంటి వెంకట జగ్గారావు సతీమణి నాగమణి గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమె అంత్యక్రియలను రాజమండ్రి కైలాస భూమి వద్ద నిర్వహించారు .ఈ సందర్భంగా వారి కుటుంబాని పరామర్శించేందుకు జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర వారి స్వగ్రాహానికి విచ్చేసి మాజీ సర్పంచ్ ఇనుగంటి వెంకట జగ్గారావు గారిని, కుమారుడు వైసీపీ నాయకులు ఇనుగంటి గోపాలకృష్ణ ,(గోపి) లను పరామర్శించారు. ఆయనతోపాటు గండేపల్లి మండల జనసేన నాయకులు సొడ సాని కామరాజు, పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనకు స్థలాలు పరిశీలించిన నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 3: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట పర్యటన ఖరారైంది. ఈనెల 14, 15వ తేదీల్లో జగ్గంపేట నియోజకవర్గంలో పర్యటిస్తారు. 14వ తేదీ మధురపూడి విమానాశ్రయంలో దిగి అక్కడ నుండి గోకవరం చేరుకుని అక్కడ ఆంజనేయస్వామి గుడి సెంటర్ లో ఇదేం కర్మ రా మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని అక్కడనుండి జగ్గంపేట చేరుకుంటారు. జగ్గంపేటలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్మించిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహం మరియు స్మారక మందిరం ప్రారంభించి బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం రావులమ్మ నగర్ లోని జ్యోతుల నవీన్ క్యాంప్ ఆఫీసులో బస చేసి 15వ తేదీ నియోజవర్గంలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అనంతరం పెద్దాపురం నియోజవర్గంలో పర్యటనకు వెళతారు. చంద్రబాబు పర్యటనకు అనువుగా ఉండే ప్రదేశాలను పరిశీలించిన రాష్ట్ర మాజీ మంత్రి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్, తదితరులు ఎన్టీఆర్ కాంస్య విగ్రహం, స్మారక మందిరం పనులు కాకినాడ రోడ్ లోని ఓ ప్రైవేట్ స్థలం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శిలు కోర్పు లచ్చయ్య దొర ,ఎస్వీఎస్ అప్పలరాజు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనుబాబు నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రాతు రామకృష్ణ, కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, పెద్దాపురం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వెలిశెట్టి నాని, జంపన సీతారామచంద్ర వర్మ, అడబాల భాస్కరరావు, వీరం రెడ్డి కాశి బాబు, తూము కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు గునిపే భరత్ ఈది అశోక్, పాండ్రంగి రాంబాబు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు పాలకుర్తి ఆదినారాయణ, పాఠం శెట్టి రవి, బుర్రి సత్తిబాబు, కాళ్ళ దొంగబాబు, గుండా శివప్రసాద్, బొల్లం రెడ్డి రామకృష్ణ, మండపాక అప్పన్న దొర, కుర్ల చిన్నబాబు, రాయి సాయి సాంబత్తుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నియంత్రణ లేని ఇటుక రేట్లు..
### సామాన్యులను దోచుకుంటున్న యాజమాన్యాలు



గోకవరం ప్రజా పాలన ఫిబ్రవరి 3 మండలంలో అనధికార ఇటుక బట్టీలు భారీ స్థాయిలో ప్రజలను దోసు కుంటున్నాయి సామాన్యులకు అందుబాటు లో లేకుండా రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి, ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పాటించకుండా ఇస్తారాజ్యం గా ఇటుక బట్టీలు నిర్వహణపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటుక బట్టీల పరిశ్రమ ఒక కుటీర పరిశ్రమగా విరజిల్లుతున్న సమయంలో స్థానికే తర్లు మండలంలో పాగా వేసి ఇక్కడ ఉన్న సహజ వనరులను ధ్వంసం చేస్తున్నారు. కార్మికులకు అందాల్సిన హక్కులను సైతం హరిస్తూ ఇస్తా రాజ్యంగా ఇటుక పట్టీలు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం పైన సర్వత్ర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఒక వెయ్యి ఇంటికి సుమారుగా 7000 నుండి 8000 వరకు అమ్ముతూ సామాన్య ప్రజలను దోచుకుంటున్నారు. అలా అని ప్రభుత్వ నిబంధన పాటిస్తున్నారా అంటే అటువంటిది ఏమీ లేదు. గోకవరం మండలం వీర్లంక పల్లి సమీపంలో ఆర్ అండ్ బి రహదారిని ఆనుకుని నిర్వహిస్తున్న ఈ ఇటుక బట్టీల ఏ ఒక్క దానికి కనీస అనుమతులు కూడా లేవు అలా అని స్థానికులు ఎవరైనా ఈ వ్యాపారం చేస్తున్నారా అంటే అది కూడా లేదు స్థానికేతర్లు ఇక్కడికి వచ్చి సహజ వనరులైన నీరు చెట్లు మట్టి వ్యవసాయ భూములను ధ్వంసం చేస్తున్నారని అతిశయోక్తి లేదు. ఏది ఏమైనా ఈ ఇటుక బట్టీల వల్ల వచ్చే వ్యర్థాల వల్ల స్థానిక పంట పొలాలను ప్రజలను అనేక రోగాల బారిన వేస్తున్నాయి సంబధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## యువగళం విజయం కొరకు ప్రత్యేక పూజలు



నరసాపురం, ఫిబ్రవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ శుక్రవారం పట్టణ తెలుగు మహిళ ఆధ్వర్యంలో స్థానిక ఒకటవ వార్డు ఇసుక ర్యాంపు వద్ద కొలువై ఉన్న వీరభవాని మాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలతో కలిసి అమ్మవారి గరగలను శిరస్సుపై సహస్ర పారాయణలు, గరగల నృత్యాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పొత్తూరి రామరాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం అయ్యేందుకు అమ్మవారి ఆశీస్సులను కోరుతూ ఈ కార్యక్రమం చేపట్టామని ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజాబలంతో యువగళం పాదయాత్రను నారా లోకేష్ పూర్తిచేసి తీరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు కొలచన శ్రీపద్మ, తిరుమాని శశిదేవి, గుడాల సునీత, తాయారు, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్ర ఠాగూర్, గుబ్బల నాగరాజు, వాతాడి ఉమా మహేశ్వరరావు, పొన్నాల నాగబాబు, బర్రె మురళి, శీలం హరికృష్ణ, మల్లాడి మూర్తి, కత్తిమండ ముత్యాలరావు, తాడివాడ రమేష్ బాబు, పాల రాంబాబు, పెండ్ర శ్రీనివాస్, తిరుమాని హేమంత్, కొల్లాటి బాలకృష్ణ, మూలాస్వామి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత



సత్తెనపల్లి పజాపాలన ప్రతినిధి: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి టౌన్ సగాలీ కాలనీ జడ్పీహెచ్ స్కూల్ నందు 74 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా భారత రాజ్యాంగం పట్ల పిల్లలకు అవగాహన కలిగించేందుకు రాజ్యాంగం యొక్క కోషనరీ తయారుచేసి క్విజ్ నిర్వహించడం జరిగింది ఈ క్విజ్ కాంపిటీషన్లో నాలుగు గ్రూపులుగా గ్రూప్ కి ఏడు మంది చొప్పున 28 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఈరోజు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు గారి చేతులమీదుగా గెలుపొందిన మరియు పార్టిసిపేట్ చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు పెన్నులు అలాగే స్కూల్ కి మెమొంటో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి డి బి ఆర్సి కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ డి బి ఆర్ సి ద్వారా మహిళలకు విద్యార్థులకు అలాగే రైతులకు పేదవారికి ఎన్నో ఉపయోగపడే కార్యక్రమాలు మరియు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసిచైతన్య పరిచేందుకు కృషి చేస్తున్న డి.బి.ఆర్.సి సంస్థను అభినందించారు అలాగే హెచ్ఎం నాగరాజు మాట్లాడుతూ విద్యార్థినీలు లో 7 8 9 10 చదువుతున్నటువంటి విద్యార్థులకు అవేర్నెస్ కల్పించాలి అని స్వచ్ఛంద సంస్థలుగా మీరు సహకరిస్తే బాగుంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ వెంకటనారాయణ వి శ్రీనివాస్ నాయక్ షేక్ అబ్దుల్ రజా ద మరియు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు

## ఉరుసు మహొత్సవంలో జనసేన నాయకులు అక్కల గాంధీ



జి.కొండూరు:ఫిబ్రవరి 03:(ప్రజాపాలన ప్రతి నిధి):కొండపల్లి పట్టణ పరిధిలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షా బుకారి బాబా వారి 426 ఉరుసు మహొత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహన్ రావ్ గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొనగా,ఆస్థాన పీఠాధిపతి, షా బుఖారి బాబా నిత్యాన్నదాత అల్తాఫ్ బాబా సాదరంగా మేళతాళాలతో ఆహ్వానించి ఇస్లాం సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగానే జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహన్ రావు గాంధీ మాట్లాడుతూ,ఉరుసు మహొత్సవం కార్యక్రమం అద్భుతంగా నిర్వహించారని,ఉరుసు లో పాల్గొనడం తనకు లభించిన అదృష్టంగా భావిస్తున్నానని అక్కల గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేరుకు మల్లీ సురేష్,అడపా శివ,యర్రం శెట్టి సాంబ, రామాంజనీయులు,బస్టాండ్ రాధా,బాలు,తదితరులు పాల్కొన్నారు.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

## జగనన్న భూ రక్ష భూహక్కు కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను





పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి:మం డలపరిధిలో ముండ్లపాడు గ్రామంలో జగనన్న శాశ్వ త భూహక్కు మరియు భూరక్ష పథకం కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభా ను డ్రోన్ తో లాంఛనంగా ప్రారంభించారుఈ సందర్భం గా అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించే విధంగా ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం జ గనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష పథకం ద్వారా భూముల రీ సర్వేకు శ్రీకారం చుట్టారని, దాదాపు 100 సంవత్సరాల తర్వాత సమగ్ర స్థాయిలో భూ సర్వే జ రుగుతుందని, దీనిలో పూర్తిస్థాయి ఆధునిక టెక్నాల జీ ద్వారా డ్రోన్ లను వినియోగించి, అక్షాంశాలు రే ఖాంశాలతో సహా పారదర్శకంగా సర్వే నిర్వహించి హ ద్దు రాళ్ళను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు, తద్వా రా దశాబ్దాల నాటి భూ వివాదాలు పరిష్కారం కావ డంతో పాటు భవిష్యత్తులో కూడా ఎలాంటి వివాదా లు ఏర్పడకుండా పాత భూ రికార్డులను ప్రక్షాళన చే స్తూ రీ సర్వే ద్వారా కొత్త భూ రికార్డులను నమోదు చే యడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో సర్పం చ్ గూడపాటి లావణ్య,ఎంపీపీ మార్కపుడి గాంధీ,జ డ్పిటిసి వుట్ల నాగమణి,మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీ నివాస్,సీనియర్ నాయకులు వేల్పుల రవి కుమార్ ,వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు,గ్రామ పార్టీ అధ్యక్షు లు కూచి విష్ణు,తదితర గ్రామ ముఖ్య నాయకులు, ఎమ్మార్వో లక్ష్మీ కళ్యాణి,సర్వే ఆఫ్ ఇండియా ప్రతిని ధులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 04, ఫిబ్రవరి 2023

# అవినీతి, అసత్యం జగన్ కవచకుండలాలు

తనసమర్ధత ఏమిటో తెలుసుకోకుండా తాను చెప్పిన అబద్ధాలు నమ్మి తనకు ముఖ్యమంత్రి పదవి అప్పగించిన ప్రజలు సిఎం జగన్మోహన్ రెడ్డికి చులకనగా కనిపిస్తున్నారు. తన వంటి వాడిని నమ్మి ముఖ్యమంత్రిని చేసిన అమాయక ప్రజలకు ఎన్ని అబద్ధాలు చెప్పి అయినా నమ్మించవచ్చన్న ధీమా ఆయనలో పెరిగిపోయింది. అందుకే నోరు పట్టని అబద్ధాలు జగన్‌రెడ్డి అలవోకగా చెబుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చేందుకు చెప్పిన అబద్ధాలు ప్రజలు మర్చిపోయి ఉంటారని, ఇప్పుడు వాటినే ముఖ్యమంత్రిగా చెప్పి ప్రజలను మరోమారు వంచించే ప్రయత్నాలు మొదలెట్టారు. అవినీతి, అబద్ధాలు జగన్ కవచ కుండలాలు. తాను చెబుతున్న అబద్ధాలను ప్రజలు మౌనంగా వింటున్నందున వాటిని జనం నిజంగానే నమ్ముతున్నారన్న భ్రమలో ఆయన ఉన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవాళ్లు చెబుతున్నవి అసత్యాలు, అర్ధ సత్యాలు అని తెలిసినా కూడా ప్రజలు ప్రశ్నించకపోవడంతో జగన్‌రెడ్డి అబద్ధాల డోసును రోజురోజుకూ మరింత పెంచుతున్నారు. ఒక అబద్ధం పదేపదే చెబితే నిజమైపోతుందని ఆయన బలంగా నమ్ముతున్నారు.అటు నిబంధనలు ఉల్లంఘించి తెస్తున్న అప్పులపైనా, అభివృద్ధి, వృద్ధిరేట్ల పైనా నోటికి వచ్చిన అంకెలు చెబుతూ జనం చెవుల్లో పూలు పెడుతున్నారు. తమ ప్రభుత్వం కంటే తెలుగుదేశం ప్రభుత్వమే ఎక్కువ అప్పులు చేసిందని జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారు. అంతేకాదు జీఎస్‌డీపీ వృద్ధిరేటులో రాష్ట్రం దూసుకుపోతోందని, ఏపీ వృద్ధిరేటు 11.43 శాతం ఉందని సీఎం జగన్ చెబుతున్నారు. వృద్ధిరేటు పెరిగితే మరి ఖజానా ఆదాయం ఎందుకు పెరగలేదు. తర్వాత ఉద్యోగాల కల్పన కూడా పెరగాలి. రాష్ట్రంలో ఈ రెండూ జరిగాయా? అయినా వృద్ధిరేటు రెండంకెలకు ఎలా చేరిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అధికంగా అప్పులు తెచ్చుకునేందుకు జీఎస్‌డీపీని పెంచి చూపిస్తున్నారు. ఆర్థికాభివృద్ధిని పూర్తిగా గండి కొట్టి నెగెటివ్ ట్రెండ్ తెచ్చి ఆయా గ్రోత్ ఇంజన్లన్నీ రివర్స్ చేశారు. మొత్తం పారిశ్రామిక రంగం –1.4శాతం, మొత్తం సేవారంగం –1.7 శాతం మాత్రమే ఉన్నాయి. కొత్తగా పెట్టుబడులు, కొత్త కంపెనీలు, కొత్త ఉద్యోగాలు లేకుండా రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించడానికి ప్రభుత్వం వద్ద ఏమన్నా మంత్రదండం ఉందా? వృద్ధి రేటు, సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధమా? ప్రభుత్వం సమాధానం చెప్పాలి. మీరు చెప్పే వృద్ధిరేటు అదనంగా అప్పులు తెచ్చుకునేందుకు చూపించడానికి మాత్రమే ఉపయోగపడుతుంది తప్ప, రాష్ట్రాన్ని ఉద్ధరించేది కాదు. 'మార్చి 3, 4 తేదీలలో విశాఖలో జరిగే ఇన్వెస్టర్ల సమ్మిట్‌కు రావలసిందిగా ఆహ్వానిస్తున్నాను. మీరు రావడమే కాకుండా, మా రాష్ట్రంలో వ్యాపారం చెయ్యడం ఎంత సులభమో విదేశాల్లో మీ సహచరులకు కూడా చెప్పి తీసుకురండి' అని ఏపీ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సన్నాహక సమావేశంలో పలు దేశాలకు చెందిన దౌత్యవేత్తలను, కంపెనీల ప్రతినిధులను సిఎం జగన్‌రెడ్డి ఆహ్వానించారు. సంతోషం, కానీ పాలకులు విశ్వసనీయత కోల్పోయినప్పుడు పెట్టుబడులు వస్తాయను కోవడం అత్యాశే అవుతుంది. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి అని జగన్ ఏ ముఖం పెట్టుకొని అడుగుతున్నారు. పెట్టుబడులు రాబట్టడానికి ప్రయత్నించడం తప్పు కాదు కానీ ఉన్న పరిశ్రమలను వెళ్లగొడుతూ, మరో పక్క పెట్టుబడులు రాబట్టడానికి ప్రయత్నిస్తే ఎవరు వస్తారు? ప్రతిపక్షంలో ఉండగా ప్రత్యేక హోదా లేకుండా పరిశ్రమలు ఎలా వస్తాయని ప్రశ్నించిన జగన్‌రెడ్డి, నేడు ఆ హోదా లేకుండా రాష్ట్రానికి పరిశ్రమలు ఎలా వస్తాయనుకుంటున్నారో. కేంద్రం మెడలు వంచి హోదా తెస్తానని బీరాలు పలికిన మీరు, 32 మంది ఎంపీలు ఉన్నా ప్రత్యేక హోదా ఎందుకు తేలేదు? దేశ, విదేశాల్లో ఉన్న పెట్టుబడిదారులు తాము పెట్టుబడి పెట్టే రాష్ట్రంలో అన్నీ అధ్యయనం చేసి పెట్టుబడులు పెడతారు. కానీ శాంతిభద్రతలు లేని రాష్ట్రంలోబీ బెదిరించి, పరిశ్రమలలో వాటాలు అడిగే రాష్ట్రంలో ఎవరు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారు? హైదరాబాద్ పేరు చెబితే చాలు పెట్టుబడిదారులు బారులు తీరుతున్నారు. ఆర్థికంగా దివాళా తీసిన రాష్ట్రంలో వృద్ధిరేటు పరుగులు తీస్తోందని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు.జగన్‌రెడ్డి ఎన్ని అబద్ధాలు చెప్పినా ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా అతలాకుతలం కావడమే కాకుండా కళావిహీనంగా మారింది. మూడు రాజధానులు అంటూ రాష్ట్రానికి ఒక్క రాజధాని కూడా లేకుండా చేశారు. నెలనెలా ఉద్యోగులు జీతాల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి. అహంకార, అసమర్ధ, విధ్వంస పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిపోయింది. ముఖ్యమంత్రి కావాలని ఊరూరా ప్రచారం చేసిన మీ కుటుంబ సభ్యులు అయినా జగన్‌రెడ్డి పరిపాలన బాగుందని చెప్పగలరా? రాష్ట్రం విడిపోయిన ఎనిమిదేళ్ల తర్వాత కూడా ఆంధ్ర ప్రజలు ఉపాధి కోసం హైదరాబాద్‌కు పరుగులు పెట్టడం, జిల్లాల నుండి పనులు లేక పొరుగు రాష్ట్రాలకు ప్రజలు వలసపోవడం జగన్‌రెడ్డి సాధించిన ప్రగతిగా చెప్పుకోవాలా? మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అధికారం అంటే బాధ్యత అనే విషయాన్ని విస్మరించారు. ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలో ఎక్కడ బహిరంగసభ జరిగినా అసహనంతో మీడియా, ప్రతిపక్షాలపై విరుచుకుపడుతున్నారు. దుష్ట చతుష్టయం అని, గజదొంగలు, తోడేళ్ళు అని తిట్టి పోస్తున్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొన్నప్పుడు అందుకు బాధ్యత తీసుకుని దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన ముఖ్యమంత్రి మీడియా, ప్రతిపక్షాలపై విరుచుకుపడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని అనర్థాలకు ఇతరులను నిందించడం జగన్‌కు అలవాటుగా మారింది. జగన్‌రెడ్డి 44 నెలల పాలనలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం సరాసరిన 10 శాతం మాత్రమే వృద్ధి ఉంది. అప్పుల వృద్ధి మాత్రం 37.5 శాతం ఉంది. కట్టాల్సిన వడ్డీ రేటు 21 శాతం పైనే ఉంది. దీనికి అసలు మొత్తం కలిపితే అది దాదాపు రూ.35 వేల కోట్ల వరకు ఉంటుంది. ఈ రెండింటినీ కలిపితే అప్పుల చెల్లింపులు రేటు దాదాపు 95 శాతానికి పెరుగుతుంది. దీన్ని బట్టి వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఎంత నాశనం చేసిందో స్పష్టంగా కనపడుతోంది. రాష్ట్ర రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు విపరీతంగా పెరుగుతోంది. ఇది రాష్ట్రానికి మంచిది కాదు. ఆదాయంతో సంబంధం లేకుండా విచ్చలవిడిగా అప్పులు చేస్తున్న ప్రభుత్వాలకు శ్రీలంక ఆర్థిక సంక్షోభమే ఒక హెచ్చరిక అని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎఫ్ఆర్‌బిఎం నిబంధనలు కూడా లెక్క చెయ్యకుండా ఇష్టారాజ్యంగా అప్పులు తెస్తున్న ప్రభుత్వం ప్రజల కోసం ఖర్చుపెడుతున్నామని చెప్పడం పచ్చి అబద్ధం. ఒక పక్క వైసీపీ నాయకుల ఆదాయం పెరుగుతుంటే, మరో పక్క ప్రజల ఆదాయం తరుగుతోంది. రాష్ట్ర ఖజానా పూర్తిగా ఖాళీ అయింది. వైసీపీ నాయకుల ఆదాయం 200 రెట్లు పెరిగింది. రాష్ట్రంలో సహజవనరులు లూటీ అవుతున్నాయి.

# ధర్మాన్ని ఎరుకపరిచిన నైతిక యాత్ర



రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర (7 సెప్టెంబర్ 2022– 30 జనవరి 2023) కన్యాకుమారిలో ప్రారంభమై జమ్మూ–కశ్మీర్‌లో ముగిసింది. కశ్మీర్ ప్రజలు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో మొత్తం పాదయాత్రకు ఒక విశేషమైన ప్రాధాన్యం వచ్చింది. కశ్మీర్ ప్రజలు కొంతకాలంగా గాలి పీల్చుకోవడానికి కూడా వీలులేని పరిస్థితి నుంచి సామాజిక సామరస్యత పేర ఒక ప్రముఖ పార్టీ రాజకీయ నాయకుడు పాదయాత్ర చేస్తూ తమ మధ్యకు రావడం వాళ్లలో కొత్త ఉత్సాహాన్ని కలిగించినట్లు కనిపించింది. ఒక్క కశ్మీర్‌లోనే కాదు దేశవ్యాప్తంగా గత దశాబ్దకాలం నుంచి ఒక భయానక పరిస్థితి నెలకొంది. రాజ్యం తన అన్ని ఏజెన్సీలని, అన్ని నిర్బంధ చట్టాలని తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా దురుపయోగించడమే కాక ఏ రంగాన్ని కూడా వదిలిపెట్టకుండా ప్రతి రంగం మీద దాడి చేస్తున్నది. ప్రజాస్వామ్యవాదులు, ఉద్యమకారులు, సామాజిక సంస్థల కార్యకర్తలు, కవులు, కళాకారులు, రచయితలు, జాతీయ అవార్డులు పొందినవారితో సహా అందరూ ప్రభుత్వ ఏజెన్సీల నిర్బంధానికి గురి అయ్యారు, అవుతున్నారు. తమ రాజకీయాలతో విభేదించిన వారిని అర్బన్ నక్సలైట్లు అని ముద్ర వేసి జైళ్లపాలు చేస్తున్నారు. దీనికి భీమా కోరెగాం ఒక కొట్టవచ్చిన ఉదాహరణ. రాజకీయాలు ప్రజల జీవన్మరణ సమస్యలను పరిష్కరించే బదులు అభివృద్ధి నినాదంతో గతంలో ఎన్నడూ లేని అసమానతలను సృష్టించాయి. ఈ అభివృద్ధి నమూనాకు బీజాలు వేసింది కాంగ్రెస్ పార్టీయే. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ అభివృద్ధి నమూనాకు మద్దతు ఇచ్చి పెంచి పోషించారు. ఒక దశాబ్దకాలం నిరాఘాటంగా నియోలిబరల్ ఆర్థిక నమూనాని అమలుచేశారు. ఈ నమూనా సృష్టించిన భిన్న చిక్కుముడులలో చిక్కుకొని చివరకు 2014లో అధికారాన్ని కోల్పోయారు. ఇదే అభివృద్ధి నమూనాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం మరింత నిర్దాక్షిణ్యంగా అమలు చేస్తున్నది. కాంగ్రెస్‌కు లేని కొన్ని శక్తులు బీజేపీకి అనుకూలించాయి. ప్రధానంగా, ఈ రాజకీయ పక్షం మాతృ సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, దాని అనుబంధ సంస్థలు క్షేత్రస్థాయి దాకా విస్తరించి ఉన్నాయి. దీనికితోడు కార్పొరేటు మీడియా, సోషల్ మీడియా విపరీతంగా విస్తృతి చెందింది. ఈ పార్టీకి మతపరమైన భావజాలముంది. ఆర్థిక వనరులు అపరిమితంగా అందుబాటులో ఉన్నాయి. రాజకీయాలు ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించే స్థితిలో లేనప్పుడు ప్రజల దృష్టిని వాస్తవమైన సమస్యల నుంచి ఇతర అంశాలకు మళ్లించడం ప్రపంచవాప్తంగా చూస్తున్నాం. ఇప్పుడు మన దేశ రాజకీయాలలో కూడా జరుగుతున్నది అదే. సమాజ పరిణామక్రమంలో మతం పాత్ర ఇంకా మిగిలే ఉన్నది. గురజాడ చెప్పిన 'మతములన్నియు మాసిపోవును జ్ఞానమొక్కటె మిగిలి వెలుగును' అనే స్థాయికి సమాజం చేరుకోలేదు. రాజ్యం, మార్కెట్, శాస్త్రీయ విజ్ఞానం మతంతో చాలా తలపడ్డాయి. దీనివల్ల పాశ్చాత్య దేశాల్లో మతం చాలా వరకు వ్యక్తిగత విశ్వాసంగా మిగిలింది. అభివృద్ధి చెందుతున్న భారతదేశం వంటి దేశాల్లో భిన్నమైన అంతరాలు, అసమానతలు, ఆధిపత్యాలు తగినన్ని అవకాశాలు లేకపోవడం, విద్య వైద్యం వంటివి అందుబాటులో లేకపోవడం వల్ల మతవిశ్వాసాలు బలపడుతున్నాయి. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నియోలిబరల్ ఆర్థిక నమూనా సమాజాన్ని సంక్షోభంలోకి నెట్టినకొద్దీ రాజకీయాల్లో భావజాలం మారి రాజ్యాంగ విలువలకు భిన్నంగా మత విశ్వాసాలని విద్వేషాలుగా మార్చడంతో సహజీవనం, సమభావనం అనే ఉదాత్త విలువలకు విఘాతం కలిగింది. మతాల మధ్య, సమూహాల మధ్య నిచ్చెనమెట్ల కులాల మధ్య హింస పెరిగింది. దళితుల, ఆదివాసీల, మహిళల మీద కూడా హింస పెరుగుతున్నది. అన్నిరకాల సామాజిక సంబంధాలు గతంలో ఎన్నడూ లేనంత సంక్షోభంలో చిక్కుకున్నాయి. తమ జీవితంలో ఉండే అసమగ్రతకు, ఆందోళనకు, అభద్రతకు లోపభూయిష్ట వ్యవస్థలో కారణాలు చూసే బదులు వీటికి కారణం ఇతర మతస్థులని, సమూహాలనే ప్రచార రాజకీయాల విషవలయంలో చిక్కుకున్నారు. ఈ సమాజం ఎటుపోతున్నది అన్న మౌలిక ప్రశ్న అడగనంతకాలం ఈ సంక్షోభం ఏదో ఒక రూపంలో కొనసాగుతుంది. ఈ రాజకీయ, సామాజిక, ఆర్థిక సందిగ్ధకాలంలో, అన్ని సమస్యలను కాకపోయినా సమాజంలో సహజీవన అవసరాన్ని, సమ్మిళిత సంస్కృతి విలువని ఎత్తిపట్టడం రాహుల్ గాంధీ తన పాదయాత్ర లక్ష్యంగా పేర్కొన్నారు. పాదయాత్రకు ఊహించిన దానికంటే ప్రజల నుంచి విస్తృత స్పందన వచ్చింది. దీనిని తాను కూడా ఊహించలేదని రాహుల్ గాంధీ కశ్మీర్‌లోని పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు. ఈ సుదీర్ఘ పాదయాత్రకు అన్ని ప్రాంతాల నుంచి, అన్ని సమూహాల నుంచి స్పందన వచ్చింది. ఈ స్పందన లోతుపాతులను ఇంకా లోతుగా పరిశీలించవలసి ఉంది. కానీ సహజీవన ఆకాంక్ష సమాజంలో ఇంకా మిగిలి ఉన్నదన్న ఒక విశ్వాసాన్ని ఈ పాదయాత్ర కలిగించింది.రాహుల్ గాంధీ పాదయాత్ర ప్రారంభం కాక ముందు గత మే నెలలో హైదరాబాద్ వచ్చినప్పుడు స్థానిక కాంగ్రెస్ కోరిక మేరకు ఐదారుమంది మిత్రులం ఆయనను కలిసి ఒక గంటసేపు మాట్లాడాం. ఈ సందర్భంలో పౌరహక్కుల కార్యకర్తగా దేశంలోని నిర్బంధ చట్టాల గురించి చెపుతూ, ఈ చట్టాలు కాంగ్రెస్ కాలంలోనే ప్రవేశపెట్టారని, వాటికి భారతీయ జనతాపార్టీ మరింత పదునుపెట్టి దేశవ్యాప్తంగా ఉపయోగిస్తున్నదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు, పౌరహక్కులకు ఇవి చాలా ప్రమాదకరమని చెపుతూ, ఉపా వంటి చట్టం ప్రభుత్వ యంత్రాంగానికి ఎంత విచ్చలవిడి అధికారాలిచ్చిందో వివరిస్తూ, ఈ చట్టాలను ఎత్తివేయాలని సూచించాం. ఇదే అంశాన్ని తెలంగాణ పౌరహక్కుల సంఘం లిఖిత రూపంలో ఇచ్చిన పత్రాన్ని నేను మూడవ పర్యాయం కలిసినప్పుడు ఆయనకు ఇచ్చాను. ఆ పత్రాన్ని జాగ్రత్తగా తీసుకుని తన జేబులో పెట్టుకున్నాడు. రెండవ పర్యాయం పాలమూరు అధ్యయన వేదిక సభ్యులం ఆయనను కలిశాం. ఈసారి నూటిగా కాంగ్రెస్ పార్టీ అభిమానులం కాదని, కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పుడు విధానాలను నిరంతరంగా విమర్శిస్తూ మాట్లాడాం, రాశాం అని చెవుతూ... 'మీరు ప్రవేశపెట్టిన సామ్రాజ్యవాద నియోలిబరల్ అభివృద్ధి నమూనా ప్రజలకు హాని చేయడం వల్ల మీరు 2014 ఎన్నికలలో ఓడిపోయారు' అని అన్నప్పుడు మేం అమలుచేసిన నియోలిబరలిజం ఎంత కాదన్నా సాఫ్ట్ నియోలిబరలిజం, కాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం నియోలిబరలిజాన్ని నిర్దాక్షిణ్యంగా అమలుచేస్తున్నా రెండవ పర్యాయం కూడా ఎందుకు గెలిచారు అనే ప్రశ్న వేశారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రజా ఉద్యమాల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఆయనను కలవడానికి చాలామంది ఎదురు చూస్తుండడంతో సమయాభావం వల్ల లోతైన విశ్లేషణ సాధ్యం కాలేదు. కాంగ్రెస్ పార్టీ విధానాల పట్ల మాకు విమర్శ ఉన్నా, ఫాసిజం అందరి ఇంటి తలుపులు తడుతున్నప్పుడు ఏ చిన్న ప్రజాస్వామ్య ప్రయత్నాన్నయినా సమర్థించాలనే ఉద్దేశంతో ఆయనను కలుస్తున్నాం అని చెప్పాం. అలాగే తెలంగాణలో ఆయన యాత్ర ముగుస్తున్న సందర్భంలో మరోసారి కలిసినప్పుడు దక్షిణ భారతదేశంలో తన పరిశీలనను వివరిస్తూ, పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆలోచనలు చాలా అస్పష్టంగా ఉన్నాయి, ఎందుకు? అనే ప్రశ్న అడిగాడు. ఈ పర్యాయం చర్చ కొంత విస్తృతంగానే జరిగింది. ఈ మూడు పర్యాయాలు ఆయనతో చర్చించినప్పుడు మేం గమనించింది, మనిషి నిరాడంబరంగా, స్నేహపూరితంగా మాట్లాడటమే కాక సమస్యలను అవగాహన చేసుకోవడానికి నిజాయితీగా ప్రయత్నం చేస్తున్నాడనిపించింది. చోటా మోటా రాజకీయ నాయకులు అహంకారపూరితంగా మారి, మాట్లాడటానికే సిద్ధంగా లేని కాలంలో ఒక ప్రముఖ పార్టీ నాయకుడికి ఈ లక్షణాలుండడం హర్షించదగ్గ విషయమే. ఆయన అధికారపీఠం మీద కూర్చుంటే ఎలా మారుతారో చూడవలసిందే.సాధారణ సమయాల్లో ఈ పాదయాత్రకి ఇంత ప్రాముఖ్యత ఉండేది కాదు. కాని ఒక దశాబ్దకాలం రాజకీయాలు, సామాజిక సంబంధాలలో చాలా తీవ్రమైన వక్రీకరణకు గురైనప్పుడు ఈ ప్రయోగానికి ఒక ప్రాయోజికత ఉంది. భారత ప్రజల సహజీవన సంస్కృతిని కాపాడడమే కాక మత, కుల, లింగపర వివక్షతో పాటు, నిచ్చెనమెట్ల సంబంధాలు ప్రజాస్వామ్యీకరించాలి అనే స్వాతంత్రోద్యమ ఆకాంక్ష, అలాగే స్వాతంత్ర్యానంతరం జరుగుతున్న ప్రజాస్వామ్య పోరాటాల ఆశయాన్ని ఎలా కాపాడుకోవాలి అనే సందిగ్ధ దశలో మనం ఉన్నాం. ఈ విలువలని కాపాడి వీటిని ఆచరణాత్మకం చేయడానికి ఏ చిన్న ప్రయత్నానికైనా మనందరం సహకరించవలసిందే. 'భారత్ జోడో – నఫ్రత్ ఛోడో' అన్న నినాదంలో అంతర్గతంగా ఈ ఆకాంక్ష ఉన్నది అని భావించే వారందరూ తమ తమ విభేదాలు పక్కకుపెట్టి ఏదో మేరకు సహకరించారు. కొందరు పరోక్షంగానైనా హర్షించారు. భారతీయ జనతాపార్టీ ఎంత విమర్శించినా ఈ యాత్రను రాహుల్ గాంధీ పూర్తిగా రాజకీయపరం చేయకుండా, దీనికి ఒక నైతికకోణాన్ని చేర్చారు. ఎన్నికలలో మాకు ఓటు వేయండనో, కాంగ్రెస్ పార్టీని గెలిపించండనో ప్రజలను అడగలేదు. విచ్ఛిన్నమవుతున్న మతపర సంబంధాల నుంచి బయటపడాలని, దేశంలో ప్రజలు కలిసి జీవించాలని, ఏ దేశ అభివృద్ధికైనా ఈ సామరస్య సామాజిక వాతావరణం అవసరమనే సందేశం ఈ యాత్ర ద్వారా ఇచ్చారు. ఈ యాత్ర వల్ల ఏ కారణం లేకుండా మతద్వేషాలు పెంచుకుంటున్న మధ్యతరగతి, దిగువ మధ్యతరగతిలో ఒక వర్గమైనా కొంత ఆలోచించడానికి ఒక వాతావరణం ఏర్పడింది. సమాజంలో ప్రజాస్వామ్యశక్తులు, దేశభవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్న వ్యక్తులు, సంస్థలు ఉన్నాయి. సామాజిక మార్పు చైతన్యవంతమైన ప్రజల మీద ఆధారపడి ఉంటుంది. ఈ యాత్ర నియోలిబరలిజానికి ప్రత్యామ్నాయం లేదని, రాజకీయ ప్రత్యామ్నాయం లేదని, మోదీకి ప్రత్యామ్నాయ నాయకుడు లేడని, ప్రశ్నించే గొంతుకలు మూగపోతున్నాయని నిరాశ చెందుతున్న వారికి కొంత వెసులుబాటును కల్పించింది. ఈ యాత్ర కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎంత దోహదపడుతుందో తెలియదు కాని ఒక ప్రజాస్వామ్య వాతావరణాన్ని కల్పించడానికి మాత్రం దోహదం చేసింది. ప్రజాపోరాటాలు దీనిని ముందుకు తీసుకుపోవాలి.

# మా అస్థిత్వం పేరు అడవి

ఏ తోడేళ్లు మమ్మల్ని కొండమేకల్నిజేసీ
వెంటాడుతున్నాయి ?
ఏ పెద్దపులులు మమ్మల్ని అడవి జింకల్ని
జేసీ
వేటాడుతున్నాయి ?
ఏ గండభేరుండాల రెక్కలల్లార్పుకు
మా కాళ్ల కింద నేల కదలబారుతోంది?
పొగబెట్టి పట్టునుండి తేనేటీగల్ని
తరిమినట్టు
పుట్టి పెరిగిన నేలమీంచి
మమ్మల్ని తరుమిగొడుతున్నదెవరు?
తరాల పురిటి జ్ఞాపకాలు తలకెత్తుకొని
ఉభికే దుఃఖాన్ని ఉగ్గబట్టుకొనీ
యీ పచ్చనికొండలమీంచి ఎక్కడికని
పొమ్మంటారు?
బొందిలో ప్రాణాలు యిక్కడే విడచి
నడచే శవాలమై ..
చితిలోంచి లేచే పొగమేఘాలమై ..
దిక్కులపట్టి ఎక్కడికని ఎగిరిపొమ్మంటారు
?
నెపం అభివృద్ధి మీదపెట్టి
అడవికి మమ్మల్ని దూరంజేస్తున్న వాడెవడో
వాడి అభివృద్ధి మీద మన్నుబడ ..
వాడి హైడ్రో పవర్ ప్రాజక్టులు ఆవిరైపోనూ
..
మా పీసాచట్టం పీక పిసికేసాక ..
మా ఐదవషెడ్యూల్ అటవీచట్టాల్ని అడుగేసి
మట్టేసాక ..
కాట్లో కొరివిలా మండుతోందివాల
కొయ్యూరు
చింతనిప్పులు చెరుగుతోంది చింతపల్లి
బందూకుల మధ్య బందీయైపోయింది
గొందిపాకల
చావుశంఖం పూరిస్తోంది సమగిరి
ఎర్రిచూపులు చూస్తోంది ఎర్రవరం
అల్లకల్లోలమైపోతోందివాల అల్లూరి జిల్లా
యిది ఆదివాసీ చేసే ఆకలి పోరాటం
చచ్చిన పక్షిరెక్కలా కాలిపోయిన పోడు
వదిలి
దుఃఖమంతా ఒకచోట పోగేసినట్టున్న
గూడువదిలి
పిల్లాజెల్లా లొల్లాడి కట్టుకొనీ ..
గొడ్డూగోదా వెంటబెట్టుకొనీ ఎక్కడికని
పొమ్మంటారు?

ఏడ్చి ఏడ్చీ కంటిచెరువులో
యింకిపోయాయి నీళ్లు
చిగురాకుల్లా స్వచ్ఛంగా బతికిన వాళ్లం
ఎండుటాకులైరాలి ధూళిధూసర దేహాలతో
కార్పోరేట్ పెనుగాలికి కొట్టుకుపోతున్నాం
వనాల్లో బతికిన వాళ్లం నాగరిక జనాల్లో
ఎలా బతుకుతాం?
బతుకుదారి తప్పిన బెదురు జింకలమై
పట్నం పరాయిపంచన ఎలా గడుపుతాం?
తలచుకుంటేనే .. భరించలేని గుండెకోత
అయినా తప్పదీ బతుకునదిలో ఎదురీత
!
అయినా ఎన్నాళ్లిలా?
మీరు తరిమిగొడుతుంటే వేం
బెదిరిపోయేదిక చాలు
ఎవడెవడోవచ్చి ఎవడెవడికో అప్పనంగా
కట్టబెట్టేందుకు
అడవి మీ యబ్బసొత్తు కాదు
మా తరాల మూలవాసుల జన్మహక్కు
మేం అడవిబిడ్డలం .. అల్లూరి వారసులం
..
తూరుపు దిక్కున ఎగిసే పోరుమంటలం
..
మా అస్థిత్వం పేరు అడవి ..
మా తెగువ పేరు పోరాటం ...

– సిరికి స్వామినాయుడు

## ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు



కంచికచర్ల ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని 17 వ వార్డులో శుక్రవారం "గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం"లో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను -పనితీరు ను వివరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మూ డేళ్ల పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాల ఫలా లు అందాయని ,అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే సంక్షేమ పథకాల లబ్ధి అందేలా ప్రభుత్వం పనిచేసిందన్నారు,సంక్షేమ పథకాల అమ లుతో పాటు విద్యా -వైద్య రంగాలకు ప్రాధాన్యమిస్తూ ఆయా రంగాల్లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి ప్రజలకు మరింత మేలు చేకూరేలా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ చర్యలు తీసుకున్నారన్నారు ,పేద కుటుం బాలకు కూడా నాణ్యమైన ఉచిత విద్య , మెరుగైన ఉచిత వైద్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు ,అర్హత కలిగిన ఎవరికైనా సంక్షేమ పథకాలు అందక పోతే స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకొని ల బ్ధిని పొందాలని సూచించారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎంపీపీ మలక్ బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ నన్నపనని నరసింహారా వు, ఈవో రవికుమార్, వార్డు సభ్యులు, పలువురు వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , వాలంటీర్లు పా ల్గొన్నారు.

## వివేకానందాలో క్రీడా పోటీలు ప్రారంభించిన రఘురామ్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :జగ్గంపేట వివేకానంద విద్యాసంస్థలలో 15 వ వార్షికోత్సవం సంధర్భంగా ఈరోజు నుండి విద్యార్థులకు వివిధ క్రీడలకు సంబంధించిన క్రీడలను ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ ప్రారభించారు. రఘురామ్ చేతుల మీదుగా క్రీడా జ్యోతుని వెలిగించి మొదటిగా కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రఘురామ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ప్రతిభ చూపాలన్నారు. శారీరక వ్యాయామం మంచి ఆరోగ్యానికి దారితీస్తుందని, శారీరికంగా బలంగా ఉంటేనే మానసికంగా బలంగా తయారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనింగ్, సిమెంట్,మద్యం ద్వారా రూ.3 లక్షల కోట్లు దోచుకున్న జగన్: ఎమ్మెల్యే గోరంట్ల




రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో దొంగలు పడ్డారని,ఇది గజదొంగల ప్రభుత్వం అని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ధన దాహానికి అంతే లేకుండా పోతోందని, మైనింగ్, సిమెంట్, మద్యం ద్వారా ఈ మూడున్నర ఏళ్ళుగా రూ.3 లక్షల కోట్లు నేరుగా సీఎం నివాసం తాడేపల్లి ప్యాలెస్ కు చేరిందని ఆరోపించారు.ఈ డబ్బును వచ్చే ఎన్నికల్లో ఓట్లు కొనుగోలు చేయడానికి ఉపయోగించాలని చూస్తున్నారని విమర్శించారు. జగన్ తన భార్య పేరున ఉన్న భారతి సిమెంట్ కంపెనీతో కలిపి ఏడు సిమెంట్ కంపెనీలతో సిండికేట్ గా ఏర్పడి బస్తాకు రూ.100 అదనంగా పెంచి తెలుగు రాష్ట్రాల ప్రజలను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. మద్యం ద్వారా జరుగుతున్న నగదు చెల్లింపులు నేరుగా సీఎం ఇంటికి చేరుతోంది ఇలా రూ.లక్ష కోట్లు లాగేశారని, ఇసుక అక్రమ అమ్మకాలు ద్వారా మరో రూ.లక్ష కోట్లు, అధిక ధరలకు సిమెంట్ అమ్మకాల ద్వారా మరో రూ.లక్ష కోట్లు దోపిడీ చేశారని గోరంట్ల వివరించారు.వివేకా హత్య కేసులో సీఎం భార్య భారతి ప్రమేయం అన్నీ బయటకు వస్తాయని,ఈ హత్య కేసులో అంతఃపురం కుట్ర బయటపడుతుందని, పాపం బద్ధలవ్వక తప్పదని గోరంట్ల వ్యాఖ్యానించారు.తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రావాలంటే పరదాల చాటున నడిచే జగన్ సింహం కాదని గ్రామ సింహం అని గోరంట్ల ఎద్దేవా చేశారు.తమ ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని వైకాపా ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేస్తున్నందున దీనిపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.జగన్ రాజమండ్రి సభకు వచ్చి బస్సు కింద పడి కాళ్ళు కోల్పోయిన మహిళా ఇటీవల మృతి చెందిందని ఆమెకు ప్రభుత్వ సాయం చేయకుండా సీఎం సభకు రాలేదని అధికారులు, ప్రభుత్వం వక్రభాష్యం చెప్పడం దుర్మార్గం అని గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు. టీడీపీ వేవ్ మొదలైందని అధికారంలోకి రానున్న టీడీపీ లో చేరడానికి పలువురు సిద్ధంగా ఉన్నారని,ఇదే సమయంలో కొందరు కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని గోరంట్ల అన్నారు.

# విదేశాల్లో ఉన్నత విద్య ను అభ్యసించడం గొప్ప సువర్ణ అవకాశం: జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా




అమలాపురం ఫిబ్రవరి03 ప్రజాపాలన ప్రతినిధి :విదేశాల్లో ఉన్నత విద్య ను అభ్యసించడం గొప్ప సువర్ణ అవకాశమని, ప్రతి విద్యార్థి జీవితంలో స్వప్నమని జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా పేర్కొన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రెట్ ఈరోజు శుక్రవారం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి జగనన్న విదేశీ విద్యా దీవెన కార్యక్రమం మొదటి విడత నిధులను వర్చువల్ విధానంలో విదేశాలలో చదువుతున్న విద్యా ర్థుల బ్యాంక్ ఖాతాలకు జమచేశారు.ఈ సందర్భంగా స్థానిక జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తూ అమెరికా, బ్రిటన్ లాంటి దేశాల్లోని అత్యున్నత శ్రేణి యూనివర్సిటీల్లో చదవాలంటే రూ.50లక్షల నుంచి రూ.కోటి వరకు ఫీజులు, ఇతరత్రా వ్యయాలను వెచ్చించాల్సి వుంటుందని తెలిపారు. దాంతో ఎందరో ప్రతిభావంతులు తమకు వచ్చిన అవకాశాలను సైతం వదులు కుంటున్న పరిస్థితిని అధిగమించే%శీ% దుకై పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ప్రవేశ పెట్టిందన్నారు ఈ స్కాలర్ షిప్ పథకం ద్వారా అంతర్జాతీ యంగా ప్రతిష్టాత్మక యూనివర్సి టీల్లో ఉచితంగా ఉన్నత విద్యను పూర్తి చేసుకునే సువర్ణ వకాశం పేద విద్యార్థులకు దక్కుతోందన్నారు జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంతో ప్రయోజనాలు, లక్షిత వర్గాల వారు పొంది ఉన్న శిఖరాలు అధిరోహిస్తూ ఉజ్వల భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. విదేశీ చదువులు చదువు కోవాలనే విద్యార్థులకు ఈ పథకం ద్వారా ఒక్కొక్కరికి గరిష్టంగా రూ. 1.25 కోట్ల నుంచి రూ. 50 లక్షలు వరకు ఫీజులు చెల్లించడం జరుగుతుంద ని, ఈ పథకానికి ఏపీ ముఖ్య మంత్రి శ్రీకారం చుట్టనున్నారు. ఈ ఏడాది టాప్ 200 విదేశీ యూని వర్శిటీల్లో అడ్మిషన్లు పొందిన 213 మంది విద్యార్థులకు మొదటి విడత సాయం అందించారన్నారు. ప్రపంచ యూనివర్శిటీ ర్యాంకింగ్స్ ప్రకారం టాప్ 200 యూనివర్శిటీల ఎంపిక చేసి నాణ్యమైన విద్యకు పట్టం కడుతూ సాయం అందిస్తున్నా రన్నారు . 4 వాయిదాల్లో స్కాల ర్‌షిప్స్ మంజూరు చేస్తారని రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాలకు చెందిన పేద విద్యార్థులు సాయం%శీ% అందుతుం దన్నారు ప్రతి ఏడాది 2 సీజన్లలో విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మి షన్లు, సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీల నేతృత్వంలోని రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీ ద్వారా పూర్తి పారదర్శకంగా విద్యార్థుల ఎంపిక చేయడం జరుగుతో%శీ%దన్నారు. టాప్ 100 విశ్వవిద్యా లయాల్లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా రూ. 1.25 కోట్ల వరకు. మిగిలిన వారికి గరిష్టంగా రూ. 1 కోటి వరకు 100 శాతం ట్యూషన్ ఫీజు అందిస్తోందన్నారు .100 నుంచి 200 క్యూఎస్ ర్యాంకులు పొందిన యూనివర్శిటీ లలో ఎంపికైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు 100 శాతం ట్యూషన్ ఫీజు గరిష్టంగా రూ. 75 లక్షల వరకు. ఇక మిగిలిన విద్యార్ధులకు గరిష్టంగా రూ. 50 లక్షలువరకు ట్యూషన్ ఫీజు చెల్లించడం జరుగుతుందన్నారు.. విదేశీ విశ్వవిద్యాలయానికి వెళ్ళే విద్యార్ధులకు విమాన, వీసా ఛార్జీలను కూడా చెల్లించడం జరుగుతుందన్నారు .విదేశాలకు వెళ్లే విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకునేలా 4 వాయిదాల్లో స్కాలర్‌షిప్స్ మంజూరు చేస్తారన్నారు . ఇమ్మిగ్రేషన్ కార్డు పొందిన విద్యార్థులకు మొదటి వాయిదా మొదటి సెమిస్టర్ ఫలితాల అనంతరం విద్యార్థులకు రెండవ వాయిదా అందిస్తారన్నారు. 2 వ సెమిస్టర్ టర్మ్ ఫలితాలు విడుదలైనప్పుడు 3 వ వాయిదా విజయవంతంగా 4 వ సెమిస్టర్ పూర్తిచేసి మార్క్స్ షీట్ అప్‌లోడ్ చేసిన తర్వాత చివరి విడతగా 4 వ వాయిదా చెల్లిస్తారన్నారు తద్వారా చిట్టచివరి అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థుల వరకు పూర్తి పారదర్శకంగా లబ్ధి చేకూరుతోంద న్నారు. కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి రూ. 8 లక్షల్లోపు ఉన్న వారు ఈ విదేశీ విద్యా దీవెనకు అర్హులని ఆయన స్పష్టం చేశారు. కోనసీమ జిల్లాలో ముగ్గురు విద్యా ర్థులు జగనన్న విదేశీ విద్యా దీవెనకు అర్హత సాధించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ బీసీ కేటగిరీలో కమ్మ కులానికి చెందిన కరుటూరి తనూజ్ వెంకట సత్య శ్రీధర్ యూఎస్ఏ లో విదేశీ విద్యకు గాను మొదటి విడతగా 5 లక్షల 99 వేల 97 రూపాయలు, వెనుకబడిన తరగతుల కేటగిరీలో బీసీ- బి కింద రామచంద్రపురం మండలం తాళ్ల పొలానికి చెందిన టేకుమూడి నిరోషా దేవి యూకే లో ఎంబీఏ ఇంటర్నేషనల్ బిజినెస్ కోర్సు కొరకు మొదటి విడతగా 7 లక్షల 54 వేల 740 రూపాయలు, కాపు వర్గానికి చెందిన మట్ట సాయి ఫణి రవి రామ నాయుడుకు యూఎస్ఏ లో పీజీ కోర్స్ కొరకు మొదటి విడతగా 6 లక్షల 2 వేల 600 రూపాయలు వారి వారి ఖాతాలకు జమ కాబడింద న్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ టి వెంకటేశ్వర్లు సాంఘిక సంక్షేమ శాఖ కార్యని ర్వాహక అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి, సంక్షేమ అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గొడి, గోడలంక గ్రామాలలో పర్యటించిన మంత్రి విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్



అమలాపురం ఫిబ్రవరి03 ప్రజాపాలన ప్రతినిధి: అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం గొడి, గోడిలంక గ్రామంలో మంత్రి విశ్వరూప్ పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద బలహీన వర్గాల అభ్యున్నతిని కాంక్షించి నవరత్నాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి వివక్షతకు తావు లేకుండా పేదరికమే అర్హతగా పారదర్శకంగా అమలు చేస్తోందని వాటిని అర్హత కలిగినవారు అందిపుచ్చుకొని జీవన ప్రమాణాలు మెరుగుపర చుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ప్రజలకు సూచించారు. శుక్రవారం ఆయన మండల పరిధిలో గొడి, గోడిలంక గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి ఇంటింటికి పర్యటించి ప్రజలతో మమేకమై ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాల లబ్ధిని గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత మూడు సంవత్స రాలలో ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రయోజనం చేకూర్చడం జరుగుతోందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులకు పథకాలను వర్తింపు చేస్తున్నామన్నారు. డ్రైన్లు , చిన్న చిన్న వంతెనలు నిర్మించాలని, సొంత స్థలం కలిగి గృహ నిర్మాణానికి రుణాలు మంజూరు చేయాలని తాగునీటి తదితర ఇబ్బందులు పరిష్కరించాలని ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురాగా వీటి పై అధికారుల ద్వారా విచారణ జరిపించి అవసరాలను తీర్చేందుకు ఆయన తగుచర్యలు చేపడతామన్నారు. ఇంటి స్థలం కావాలని అడగ్గానే, మంత్రి స్పందించి ఇంటిస్థలం ఇచ్చి, ఇల్లు కట్టించే విధంగా చర్యలు చేపట్టేలా రెవెన్యూ, హౌసింగ్ అధికారులను ఆదేశిస్తామన్నారు. దళారుల ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాలంటీర్లు మీ ఇంటికి వచ్చి అర్హులకు పథకాలను వర్తింప చేస్తున్నారన్నారు జగనన్న ప్రభు త్వం ఇచ్చిన హామీలుతో పాటు ఇవ్వని హామీలు కూడా వర్తింప జేస్తూ ప్రజల మనసులో వైయస్ జగన్మోహన్ రెడ్డి సుస్థిర స్థానం పొందారన్నారు.సున్న వడ్డీ రాయితీ, అమ్మఒడి, ఋణ మాఫీ, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి బృహత్తర పథకాల ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూరుతోందన్నారు. పేదవాడి సొంత ఇంటి కల సాకారం దిశగా, ఇళ్ల స్థల పట్టాలు ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇవ్వండం జరుగుతొందన్నా రు. అర్హత ఉండి ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకుంటే 90 రోజుల్లో ఇంటి స్థలం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గోడి గ్రామంలో వాసర్ల వెంకట రమణకు వైయస్సార్ పెన్షన్, విద్యా దీవెన, వసతి దీవెన, ఆసరాల ద్వారా ఒక లక్ష 81,190 లబ్ధి పొందారని మంత్రివర్యులు తెలి పారు వాసర్ల శ్రీరామ అనే దివ్యాంగురాలను ఆప్యాయంగా పలకరించి పింఛన్ అందుతుందా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమం లో పినిపే శ్రీకాంత్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మద్దాళి గిరిధర్ రావు ఆధ్వర్యంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



గుంటూరు: గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగ గురువారం సాయంత్రం మన గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాశన సభ్యులు మద్దాళి గిరిధర్ రావు గారి అద్వర్యంలో 39 వ డివిజన్ కార్పొరేటర్ షేక్ జుమ్మాభి – మార్కెట్ బాబుగారి నేత్రుత్వంలో 107వ సచివాలయంలో రెండవ రోజు మారుతీ నగర్ ఆంజనేయ స్వామి గుడి డి వద్ద నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాశన సభ్యులు మద్దాలి గిరిధర్ రావు , గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ చంద్ర గిరి ఎసురత్నం ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడప గడపకు తిరిగి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని సదరు అధికారుల ద్వారా అక్కడిక్కడే పరిష్కరించే విధంగా మద్దాళి గిరి అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మద్దాళి గిరిధర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతున్నదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో , ఏఏ వర్గాలకు, చెందుతున్నాయో, ఏమాత్రం చెందుతున్న అన్న అంశంపై ఎమ్మెల్యే ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్ పై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధి దృష్టిలో పయనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్రానికి సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని తద్వారా రాష్ట్ర రాజధాని మూడు విధాలుగా ఉంటే అన్ని ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మూడు రాజధాని అభివృద్ధి జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ కార్పొరేటర్ షేక్ జుమ్మభి – మార్కెట్ బాబు , 39వ డివిజన్ ప్రెసిడెంట్ షేక్ షఫి, మాజీ కార్పొరేటర్ ఉడతా కృష్ణ , పోగుల వెంకటేశ్వర్లు , గుర్రాల వెంకటేశ్వర్లు , మధు , గోపిసేట్టి మధు , చెరుకూరి వెంకటేశ్వర్లు , మస్తాన్ వలి , పిల్లుట్ల మోహన్ గురుస్వామి , కొండే బోయిన శ్రీను , మున్న , మౌలాలి మరియు 39వ డివిజన్ పరిధిలో ఉన్న ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లో ఉన్న డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు, డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నగర కమిటి అనుబంధ కమిటీల ముఖ్యనాయకులు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు %డ% డైరెక్టర్ లు పాల్గొన్నారు.

## న్యూ హెూప్ మినిస్ట్రీస్ సంస్థ వారిసేవలు భేష్ :ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



వత్సవాయి ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి చిలకల్లు న్యూ హెూప్ మినిస్ట్రీస్ సంస్థ వారిచే రోగులకు ఉచిత కంటి దంత తదితర వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం అమెరికన్ డాక్టర్ల చేత నిర్వహించారు ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ సామినేని ఉ దయభాను హాజరైనారుఈ శిభిరంగ్రామంలో జడ్పీహె చ్ఎస్ హైస్కూల్ నందు న్యూ హెూప్ మినిస్ట్రీస్ సంస్థ చిల్లకల్లు వారి ఆధ్వర్యంలో రెండురోజులు పాటు జర గనున్నది.ఈ ఈ కార్యక్రమంలో ఏసీపి నాగేశ్వర్రెడ్డి సా మినేని ఉదయభాను కలిసి ఈ శిబిరాన్ని ప్రా రంభించారు ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ న్యూ హెూప్ సంస్థ వారు గత 20 సంవత్సరాలుగా ఉ చిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమ ని సంస్థ ప్రెసిడెంట్ అయిన రెవరెండ్ పాపబతిని ప్రభుదాస్ గారు మరెన్నో సేవలు నిర్వహించాలని అ న్నారు,ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్ అరున్ లేక్ అమెరి కా వారు నిర్వహిస్తున్నారు,అత్యధిక పరికరాలతో కం టి,దంత జనరల్ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న అమెరి కన్ డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ అవకాశాన్ని వత్సవాయి మండలం చుట్టుపక్క గ్రామాల నుంచి వ చ్చిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో రుత ప్రభుదాస్,సర్పంచ్ భూక్య సీ తమ్మ,జడ్పీటీసీ యేసనాపోగు దేవమని,మండల పార్టీ అధ్యక్షులు గాదెల రామారావు,నాయకులు యేసుపో గు శ్రీనివాస్,భూక్య రాజా,కొలికపోగు వెంకటేశ్వర్లు, చింతల ఏడుకొండలు,పండుగ శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం స్కూళ్ళలో సెలవులు అమలు చేయాలి: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలల యాజమాన్యాలు సెలవులు తప్పనిసరిగా అమలు చేయాల్సిందే నని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి, అన్నారు. నరస రావుపేట లో పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందన హాలులో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్,జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యాన పల్నాడు జిల్లా ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలల యాజమాన్యాలతో బాలల హక్కులు చట్టాలపై అవగాహన, సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హాజరైన కమిషన్ సభ్యులు Bathula Padmavathi మాట్లాడుతూ ప్రధానంగా ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఎన్ని రకాల హక్కుల సంభందించిన ఉల్లంఘనలు ఎదుర్కొంటున్నట్లు తమ కమిషన్ దృష్టికి అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు, ఇటువంటి పాఠశాలల వివరాలు గోప్యంగా సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్నట్టు చెప్పారు,ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా ప్రతీ నెల రెండో శనివారం,ప్రతీ ఆదివారం సెలవులు,వివిధ పండగలు సెలవులు అమలు పర్చాల్సిందేనని అన్నారు,సెలవు దినాల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు,ప్రత్యేక పరీక్షలు పేరుతో ఒత్తిడికి గురిచేస్తున్నట్టు ఆధారాలతో తల్లిదండ్రులు,విద్యార్థులు,బాలల సంఘాల ప్రతినిధులు కమిషన్ దృష్టికి తీసుకువస్తే తక్షణమే ఆయా పాఠశాలల గుర్తింపు రద్దు చేసేందుకు త్వరిత గతిన ఆయా జిల్లాల విద్యాశాఖాధికారులుకు,రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు, నివేదికలు అందజేయనున్నామని అన్నారు,ఈ సెలవులు అన్ని పాఠశాలల యాజమాన్యాలుకు వర్తిస్తాయని,ఏ పాఠశాలకు,యాజమాన్యానికి మినహాయింపులు ఉండబోవని అన్నారు,జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు,ప్రతీ పాఠశాల విద్యార్థికి శారీరక దారుఢ్యంలో భాగంగా క్రీడా మైదానాల్లో ఆటలు ఆడిపించేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖాధికా రులుకు ఆదేశిస్తున్నట్టు చెప్పారు,అగ్ని మాపక యంత్రాలు ఉండాల్సిందేనని అన్నారు,ఇరుకు గదులు,వెలుతురు లేని ప్రాంతంలో తరగతులు ఎట్టి పరిస్థితుల్లో నిర్వహించొద్దని పరిశుభ్రమైన మరుగుదొడ్లు విరివిగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు,పిల్లల్లో మానసిక పరిపక్వతకు సైకాలజిస్టులును నియమించాలని సూచించారు, రాష్ట్రంలో పిల్లల హక్కులకు ఎక్కడైనా విఘాతం కలిగితే కమిషన్ యుద్ధప్రాతిపదికన స్పందించి చర్యలకు సిఫారసులు చేయనున్నామని అన్నారు, ఫిర్యాదులు 1098 చైల్డ్ లైన్ కు గానీ, apscpcr2018 @gmail.comకి గానీ అందించేలా ప్రతీ స్కూలు నోటీసు బోర్డులో అందరికీ తెలిసేలా బహిరంగ పరచాలని సూచించారు. జిల్లా విద్యా శాఖాధికారి mekathoti వెంకటప్పయ్య మాట్లాడుతూ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించిన అంశాలన్ని అమలు జరిగేలా యాజమాన్యాలును సంఘటిత పరిచే ఆదేశాలు జారీచే స్తున్నామని అన్నారు,వీటి అమలు తనిఖీ బృందాలను నియమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా women development &child welfare PD, nsÁTD GCDO రేవతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు నిరాశాజనకమైన కేంద్ర బడ్జెట్: పి చిట్టిబాబు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఎస్సీ ఎస్టీలకు నిరాశాజనకమైన కేంద్ర బడ్జెట్ - పి చిట్టిబాబు, డి బిఎస్ యు ప్రధాన కార్యదర్శి, ఏ పి దళిత బహుజన శ్రామిక యూనియన్ దళిత ఆర్థిక అధికార ఆందోళన ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత ఆదివాసి బడ్జెట్ విశ్లేషణ నివేదిక పుస్తకాన్ని డి.బి .ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ చిట్టిబాబు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సమ్మిళిత అభివృద్ధి అని ఎంతో ఆర్భాటంగా, ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ సమర్పించిన బడ్జెట్ కొన్ని ప్రజా-కేంద్రీకృత సమస్యలను పరిష్కరించక పోగా, ఎస్సీ ఎస్టీలకు నిరాశాజనకమైన కేంద్ర బడ్జెట్ అని దళిత బహుజన శ్రామిక యూనియన్ డి బి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి చిట్టిబాబు తెలిపారు.మొత్తం కేంద్ర 2023-24 వార్షిక బడ్జెట్ దళితులకు నేరుగా ఉపయోగపడే నిధులు రూ. 30,475 కోట్లు కాగా, గిరిజనులకు రూ. 24,384 కోట్లు. ఈ కేటాయించిన నిధులలో గణనీయమైన భాగం ఈ వర్గాల అత్యవసర మరియు నిర్దిష్ట అవసరాలను విస్మరిస్తూ అసంబద్ధమైన మరియు సాధారణ పథకాల వైపు మళ్లించబడినట్లు కనిపిస్తోంది. దీనివలన ప్రభుత్వ నిధుల కేటాయింపు దళిత మరియు ఆదివాసీ వర్గాల సామాజిక-ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో మరియు నిజమైన సమ్మిళిత అభివృద్ధి సాధిస్తామని చెప్పిన నినాదంలో వాస్తవం కనిపించడం లేదు.ఆదివాసీలలో పివిటిజి అభివృద్ధి కు 256 కోట్లు, ఎస్సీ ల అభివృద్ధి కు ఏకలవ్య మోడల్ స్కూల్ పై దృష్టి పెట్టడం, పారిశుధ్య కార్మికులుకు నమస్తే అనే పథకానికి తెచ్చి, పారిశుధ్య పనుల యాంత్రీకరణ కు 97 కోట్లు కేటాయించటాన్ని స్వాగితిస్తున్నా మని అన్నారు.దళిత ఆదివాసీలలో ఆర్థిక అసమానతల పరిస్థితిని సరిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని మరియు కేటాయించిన నిధులను దళిత, ఆదివాసీ వర్గాల అభ్యున్నతికి పారదర్శకంగా మరియు జవాబుదారీగా వినియోగించేలా చూడాలని వేము కోరుతున్నామన్నారు. నీతి అయోగ్ మార్గదర్శకాల ప్రకారం అన్ని తప్పనిసరి మంత్రిత్వ శాఖలు దళితులు మరియు ఆదివాసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, హాస్టళ్లు, స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలు వంటి ప్రత్యక్ష ప్రయోజన పథకాలకు కేటాయింపులు పెంచాలి మరియు లబ్దిదారులకు సకాలంలో నిధులు బదిలీ అయ్యేలా చూడాలి.జాతీయ ఓవర్సీస్ పథకానికి అధిక కేటాయింపులు అమలు చేయాలి. దళిత మహిళలకు కేటాయింపు మరియు దళిత మహిళల కోసం ప్రత్యేక కాంపోనెంట్ ప్లాన్‌ను పర్యవేక్షించడానికి మరియు సమర్థవంతంగా అమలు చేయడానికి యంత్రాంగం ఏర్పాటు చేయాలి.ఎస్ సి ఎస్ టి పథకాల అమలుకు చట్టబద్ధత లేకపోవడం వల్ల సక్రమ అమలు లోపించింది. కావున ఎస్ సి పి/టి ఎస్ పి చట్టాన్ని కేంద్రం ప్రభుత్వము తీసుకురావాలి. అత్యాచారాలను నిరోధించడానికి ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధ క చట్టం అమలు కోసం కేటాయింపులను పెంచాలి. అట్రాసిటీ కేసుల సత్వర విచారణకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలి, కుల వివక్షత, అత్యాచారాలకు గురైన బాధితులకు పరిహారం పెంచాలి. ఈ కార్యక్రమం లో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు,దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కె సి హెచ్ బంగారు రాజు, డొమెస్టిక్ వర్కర్స్ ఫెడరేషన్ కన్వీనర్ లలిత, కోలారాణి, ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల సంక్షేమ సంఘం ప్రతినిధి శీరంశెట్టి నాగేంద్రరావు తదితరు లు పాల్గొని ప్రసంగించారు..

## స్పిరిట్ అమ్మిన వాడిన కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్సీబీ జెడి మోకా సత్తిబాబు



కంచికచర్ల ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధిస్పిరిట్ అ మ్మిన వాడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్టీఆ ర్ జిల్లా ఎస్సీబీ జెడి మోకా సత్తిబాబు హెచ్చరించా రు. మండల కేంద్రమైన కంచికచర్ల గ్రామంలో ఎస్సీబీ పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం ఎస్సీబీ జెడి మోకా సత్తిబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ జ నవరి ఒకటో తారీఖున వీరులపాడు మండల పరి ధిలోని బోడవాడ గ్రామంలో సింథనీ ఫ్యాక్టరీకి స్పిరిట్ రవాణా చేసే ట్యాంకర్ నుండి మిగిలిపోయిన 9 లీట ర్ల స్పిరిట్, నాలుగు లీటర్ల ఎంఎంఎస్ లిక్విడ్ ను క్యా న్లకు పట్టి గ్రామంలో అమ్మకాలు నిర్వహిస్తున్నారని ఎస్సీబీ అధికారులకు సమాచారం రావడంతో ట్యాం కర్ ను ట్యాంకర్ సిబ్బందిని అదుపులోకి తీసుకొని కే సు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కు తర లించినట్లు మోకా సత్తి బాబు తెలిపారు. స్పిరిట్ త్రాగ టం వల్ల ప్రాణాలకే ప్రమాదం అని స్పిరిట్ ను ఎవరు తీసుకోవద్దని ప్రజలకు మీడియా ద్వారా విజ్ఞప్తి చేశా రు. 2011 మైలవరం మండలంలోని తండాలో స్పిరి ట్ తాగి 19మంది చనిపోయిన సంఘటను గుర్తు చే శారు. స్పిరిట్ లో ఆల్కహాల్ శాతం 99 ఉంటుందని, అలాంటి ఆల్కహాల్ నీరు కలిపి తీసుకున్నా, డైరెక్టర్ గా తీసుకోవడం వల్ల చనిపోతారని తెలియజేశారు. ఆల్కహాల్ తయారు చేసే ఫ్యాక్టరీలకు స్పిరిట్ను త రలించే ట్యాంకర్లను ఫ్యాక్టరీలలో సిబ్బంది వాటర్ తో ట్యాంకర్ శుభ్రం చేయకపోవడంతో ఇటువంటి సం ఘ టన చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ట్యాంక ర్లలో స్పిరిట్ ఫ్యాక్టరీలో దిగుమతులైన తర్వాత ట్యాం కర్ ను వాటర్ తో శు భ్రం చేసి బయటికి పంపించాల్సి న బాధ్యత ఫ్యాక్టరీ యాజమాన్యంది అన్నారు. ఇప్ప టికైనా స్పిరిట్ తరలించే వాహనాలను దిగుమతులైన తర్వాత వాటర్ తో శుభ్రం చేయించి బయటికి పంపిం చాలని ఫ్యాక్టరీల యాజమాన్యాలకు సూచించారు. స్పిరిట్ అమ్మిన వాడిన బైండోవర్ కేసులు పెడతామ ని కేసులతో పాటు రౌడీషీట్ ఓపెన్ చేస్తామని, పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. లారీ ట్రాన్స్ పోర్ట్ దుర్గమయి వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ కాత్యాయని, ఎస్ఐ ఎస్సీబీ సి బ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ సర్వసభ సమావేశం



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి. :గుడివాడ రూరల్ మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం గౌరవ ఎంపీపీ శ్రీమతి గద్దె పుష్ప రాణి గారు మరియు %గ్రూజ% శ్రీ గోళ్ళ రామకృష్ణ గారి అధ్యక్షతన ఎంపిడిఓ కుమారి వెంకటరమణ గారి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు మండలం స్థాయి నుండి గ్రామ స్థాయి వరుకు జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికై తీసుకోవలసిన చర్యల పై చర్చిడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ మండల ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్ లు, వివిధ మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఏడాది విదేశీ విద్యా దీవెన పథకం 213 మందికి గాను మొదటి విడత 19.95 కోట్ల రూపాయలు




పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి): ఈ ఏడాది టాప్ 200 విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు పొందిన 213 మంది విద్యార్థులకు మొదటి విడత సాయంగా రూ. 19.95 కోట్లను జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా నగదు జమ చేసిన కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం తాడేపల్లి సి.ఎం. క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రాంభించారు. రాష్ట్ర వ్యాప్తం గా జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా విదేశాల్లో చదువుకునేందుకు విద్యార్థులను ఆహ్వానించగా, సుమారు 607 మంది దరఖాస్తు చేసుకోగా, తొలివిడతలో 213 మందికి తొలి విడతలో విదేశీ విద్యా దీవెన కార్యక్రమం ద్వారా అర్హులైన వారి ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి ముఖ్య మంత్రి ప్రారంభించారు. ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన కార్యక్రమం ఏర్పాటు చేసిన లక్ష్యం, భవిష్యత్తు లో రాష్ట్ర అభివృద్ధి తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, నరసరావు పేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయులు, రాష్ట్ర వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్పోరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పటాన్, పెదకూరపాడు నియోజక వర్గ శాసన సభ్యులు నంబూరి శంకరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఓబులు నాయుడు, మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి మహమ్మద్ ఘనీ, జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన శాఖ సంక్షేమ శాఖ అధికారిణి వరలక్ష్మి,విద్యార్థుల తల్లి,దండ్రులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లాకు సంబంధించి మొత్తం 42 విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. వారిలో తొలి విడతలో 17 మందికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన కార్యక్రమం ద్వారా ముఖ్య మంత్రి నిధులను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో ఎస్సీ విద్యార్థులు ముగ్గురు, ఈబిసి కి చెందిన 7 గురుకి, 3గురు బి.సి.లు, 4 గురు మైనార్టీలు ఉన్నారని తెలిపారు. విద్యార్థులందరికి కలిపి తొలి విడతలో రూ. 1,01,05,214 లు నగదు జమ అయినట్లు వెల్లడించారు. షేక్ మస్తాన్ వలీ, విద్యార్థి తండ్రి, గుత్తికొండ, పల్నాడు జిల్లా, వాళ్ళ కుమారుడు షేక్ కమల్‌హాసన్, యూనివర్సిటీ ఆఫ్ విస్కా న్ సిస్ లో ఫుడ్ సైన్స్ చదువుతున్నాడు.

**షేక్ మస్తాన్ వలీ**

జగనన్నా నమస్కారం, నేను ఒక సామాన్య రైతు కుటుంబం, నేను ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి రావడంతో ఉన్నత చదువులు చదవలేకపోయాను, నా పిల్లలను అయినా ఉన్నత చదువులు చదివించాలనుకున్నా, నాన్నగారు మైనార్టీలకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్ల వల్ల నా కుమారుడు కమల్‌హాసన్‌కు తిరుపతి ఎస్‌వీ యూనివర్శిటీలో డెయిరీ టెక్నాలజీలో సీట్ పొందగలిగాడు. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళతానంటే ఆర్థిక స్థోమత లేదన్నాను, కానీ మీరు ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలోని ఉద్యోగులు జగనన్న విదేశీ విద్యా దీవెన స్కీమ్ గురించి చెప్పగానే అప్లికేషన్ పెట్టాం, మా అబ్బాయికి విస్కాన్‌సిన్ యూనివర్శిటీలో సీట్ రావడమే కాదు పైగా పూర్తి ఫీజు రీయంబర్స్ మెంట్ వచ్చింది. విదేశాలలో చదవడం మాకు ఒక కల, అది మీ ద్వారా నెరవేరింది. మా ఆనందానికి అవదుల్లేవు, మేం మీ ద్వారా చాలా పథకాలు పొందాం, మా కుటుంబానికి చాలా లబ్ధి జరిగింది. గ్రామ సచివాలయ వ్యవస్థలో మా మేనమామ పిల్లలు నలుగురికి ఉ ద్యోగాలు వచ్చాయి, మాకు రైతు భరోసా సాయం అందుతుంది, ఇంతకంటే మాకు ఏం కావాలి, మీ వల్ల నాకు వ్యక్తిగతంగా రూ. 40 లక్షల నుంచి రూ. 50 లక్షల లబ్ధి చేకూరింది. అన్నా మళ్ళీ మీరే సీఎం అయి మాలాంటి సామాన్య కుటుంబాలకు మీ పథకాల ద్వారా ఆర్థిక పరిపుష్టిని మరింతగా అందించాలి, మీకు ధన్యవాదాలు అన్నా.అని అన్నారు.

# పార్టీని నమ్ముకుని పనిచేస్తే పదవులు వస్తాయి

### నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి)పార్టీని నమ్ముకుని పని చేస్తే పదవులు వస్తాయని మిట్టపల్లి రమేష్ పార్టీని నమ్ముకుని పని చేశాడని ముఖ్యమంత్రి జగన్ ఆశీస్సులతో పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవి వచ్చిందని అన్నారు. శుక్రవారం నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా మిట్టపల్లి రమేష్ ప్రమాణ స్వకారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో వేలాది మంది కార్యకర్తలు నడుమ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2013 నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారని అన్నారు ఎన్ని ఆటంకాలు ఎదురైనా పార్టీని వేడకుండా కలిసి పనిచేశారని అన్నారు. అతని శ్రమను గుర్తించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా స్థాయిలో మంచి పదవి ఇచ్చారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా మిట్టపల్లి రమేష్ ను ప్రకటించిన కొన్ని కారణాల వలన ఎన్నికల వాయిదా పడటంతో జిల్లా పదవి రమేష్ కి దక్కిందని అన్నారు. వైశ్యుడైన మిట్టపల్లి రమేష్ జిల్లా పదవి రావడంతో జిల్లాలోని వైశ్యులందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వైశ్యులకు అండగా ఉంటుందని అన్నారు.



ఈ సందర్భంగా మిట్ట మిట్టపల్లి రమేష్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ కు నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాన్ రెడ్డికి నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు పార్టీలోని అందరూ సపోర్ట్ చేశారని ముఖ్యంగా ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జిల్లా స్థాయి నాయకులు మంచి సపోర్టుతో ఈ పదవి వచ్చిందని అన్నారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్ ,డిప్యూటీ స్పీకర్ వీరభద్ర స్వామి ,ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ,నంబూరి శంకరరావు ,మద్దాలి గిరి ,బొల్లా బ్రహ్మనాయుడు ,వెల్లంపల్లి శ్రీనివాస్ , కాసు మహేష్ రెడ్డి , ప్రజాప్రతినిధులు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు.. గోడపత్రిక రిలీజ్



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఆఫీస్ లో శుక్రవారం కబడ్డీ పోటీలు గోడపత్రిక రిలీజ్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఈనెల 14. సాయంత్రం నుంచి 15.16.17 వరకు జరుగుతుంది జిల్లా కబాడీ పోటీలు విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు రాజమండ్రి జిల్లా అధ్యక్షులు బొమ్మలు దత్తు, రేలింగి శ్రీదేవి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కబడ్డీ పోటీ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏవిడి ప్రసాద్, పి ఈ టి అసోసియేషన్ సెక్రెటరీ నరసింహ, కందుకూరు మనోజ్ బాబు రాజమండ్రి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్త బాల వినోద్ సాయికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల నరేష్జి జిల్లా సెక్రెటరీ, ఖండవల్లి రావణ్జి, జిల్లా సెక్రెటరీ సాయికృష్ణ, రిజిస్టర్ నెంబర్బీ 7601023474 తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## అవినీతిరహిత సుపరిపాలన అందించడమే జగనన్న లక్ష్యం: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. :ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పాలన అవినీతిరహితంగా జరుగుతూ నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బులు జమ అవుతూ సుపరిపాలన జరుగుతుందని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఇంటింటికి జడ్పీటీసీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జగ్గంపేట సచివాలయం 1 పరిధిలో మారిశెట్టి వారి వీధి, దేవీ సెంటర్ ప్రాంతాలలో ఆయన శ్రీమతి జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి తరఫున ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ గత చంద్రబాబు ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా అవినీతి పాలన జరిగి కావలసిన వారికి లబ్దిచేస్తూ తమ పార్టీ కాని వారిని వేధిస్తూ,అర్హులకు పథకాలు అందకుండా అనర్హులకు కట్టపెట్టేవారిని విమర్శించారు. జగనన్న పాలన కుల, మత, ప్రాంత, పార్టీల కతీతంగా పాలన జరుగుతుందన్నారు. ఈ రోజు పథకాలు వాలేంటీర్ల ద్వారా ఇంటింటికి అందించడం జరుగుతుందని, ఉదయం 5 గంటల నుండే పింఛన్ లబ్ధిదారుల ఇళ్ళ వద్దే అందించడం జరుగుతుందన్నారు. ఈరోజు ఇంటింటికి జడ్పీటీసీ కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని, లబ్ధిదారులు వారికి వచ్చిన పథకాలతో చాలా సంతోషం వ్యక్త పరుస్తున్నారని, రేషన్ కార్డు సమస్యలు తెలియజేస్తున్నారని అవి కూడా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నామన్నారు. సామాజిక సమస్యలు అయిన డ్రైన్స్, కరంట్ స్తంభాల పనులు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. ఇంకా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి సంక్షేమ పథకాలు అందేలా చేస్తామన్నారు. ఇంటింటికి జడ్పీటీసీ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరించడానికి శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు గారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజు, గొల్లపల్లి శ్రీను, పార్టీ నాయకులు నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, , ఈసరపు సురేష్,గృహ సారథులు కొన వరలక్ష్మి , కొల్లు ఏసు , వైభోగుల శ్రీను, ఈగల జయలక్ష్మి, బొట్ట భవానీ, బిమ్మన శ్రీను, కొల్లు సతీష్,ఇసారపు రాజు , గోలపల్లి ప్రసాద్,ముక్క నాగు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం: ఎమ్మెల్యే చంటిబాబు



గోకవరం ప్రజా పాలన ఫిబ్రవరి 3: సమస్యలు పరిష్కారం కోసమే గడప గడపకు వైఎస్ ఆర్సిపి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు. శుక్రవారం గోకవరంలో గడపగడపకు వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గోకవరంలో నిర్మాణం పూర్తి కాకుండా నత్త నడకన సాగుతున్న ప్రభుత్వాసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే చంటిబాబు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనులను త్వరితగతంగా పూర్తి చేయాలని కాంటాక్ట్ సిబ్బంది ఆయన ఆదేశించారు అనంతరం ఎమ్మెల్యే చంటిబాబు వెలమపేట, ఒంటరి పేటలో పర్యటించి స్థానికు కావలసిన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గోకవరం గ్రామస్తులకు ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా మంచినీటి సరఫరా చేస్తానని గ్రామంలో అన్ని విధుల్లోనూ సిమెంట్ రోడ్లు , డ్రెయిన్లు నిర్మాణం చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ఆయన ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ వరసాల ప్రసాద్ కర్రీ సూరారెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ పొత్తుల గురించి మాట్లాడే మాటలతో..

# జన సైనికులు గందరగోళం

జి.కొండూరు:ఫిబ్రవరి 03:(ప్రజా పాలన,ప్రతి నిధి):జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించినప్పుడు నుండి నేటి వరకు,అనేక రాజకీయ పార్టీలతో పొత్తులు పెట్టుకుంటూ వచ్చారు.కాసేపు బిజెపి పార్టీతో పొత్తు పెట్టుకుంటే, మరోసారి తెలుగుదేశం ఇంకోసారి కమ్యూనిస్టులతోను, పొత్తు పెట్టుకొని ఎన్నికలకు వెళ్ళారు. టిడిపితో పొత్తు పెట్టుకున్నప్పుడు జనసేనకులను ఎక్కడా పోటీకి దింపలేదు. 2014లో తెలుగుదేశం పార్టీకి,చంద్రబాబు గెలుపొందటానికి పవన్ కళ్యాణ్ ముఖ్య కారకుడు అయ్యాడు. కానీ ఆనాడు చంద్రబాబు నాయుడు పవన్ కి సరైన గుర్తింపు ఇవ్వలేదు. అలాగే 2019లో బిజెపితో జతకట్టి కేవలం,కొన్ని నియోజకవర్గాల్లోని జనసైనికులను పోటీకి దింపి,పవన్ రెండు చోట్ల పోటీ చేసి,రెండు చోట్ల ఓడిపోయారు. ఒక సీటు మాత్రమే జనసేన అభ్యర్థి గెలుపొందారు. గెలుపొందిన అభ్యర్థిని సైతం కాపాడుకోలేకపోయారు. పవన్ కళ్యాణ్ పార్టీ ప్రశ్నించడానికే పార్టీ ఏర్పడిందని,పవన్ కొన్నాళ్ళు చెప్పారు. తాను 175 నియోజకవర్గాల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని,ఏనాడు చెప్పలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక ఓటును ఈసారి చీలనియమని పదే పదే చెబుతూ వస్తున్నారు. కానీ ఏ






పార్టీతో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో వెళ్ళి పాలక పార్టీ వ్యతిరేక ఓటును చీలనియకుండా చేస్తానని, చెప్పడం లేదు. కాసేపు తానే ముఖ్యమంత్రి అవుతానని చెబుతాడు,మరోసారి చంద్రబాబు రెండున్నర సంవత్సరాలు,పవన్ కళ్యాణ్ రెండున్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రచారం చేసుకుంటున్నాడు. ఇప్పటికే బీజేపీతో జనసేన పొత్తులో ఉందని చెబుతూ,టిడిపికి పవన్ దగ్గరగా వెళ్ళుచున్నాడు. బిజెపి మాత్రం టిడిపితో పొత్తు లేదని, బహిరంగంగానే చెబుతున్నారు. అసలు జనసేన పార్టీ 2024 లో ఏ పార్టీలో పొత్తు పెట్టుకుంటుందో-ఎన్ని సీట్లల్లో జనసేన పోటీ చేస్తుందో-జన సైనికులకు తెలియక గందర గోళంలో జనసైనికులు ఉన్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే పవన్ వారాహి వాహనం ను పూజ చేయించేటందుకు కొండగట్టు ఆంజనేయ స్వామి వారి దేవస్థానముకు వెళ్లినప్పుడు, పొత్తులు గురించి పవన్ కళ్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేయడంపై జన సైనికులు మరింత అయోమయానికి గురయ్యారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పొత్తుల గురించి పవన్ మాట్లాడుతూ ఇప్పటికే బీజేపీతో పొత్తులో ఉన్నామన్నారు. బిజెపి కాదంటే ఒంటరిగా పోటీ చేస్తామన్నారు. లేదంటే కొత్త పార్టీలతో కలిసి పొత్తులపై వెళ్తాం అంటూనే, ఏపీలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పడటం పై స్వాగతమిస్తున్నట్లు తెలిపారు. ఎలాగో తెలంగాణలో కమ్యూనిస్టులతో బీఆర్ఎస్ పొత్తులో ఎన్నికల్లో వెళ్ళుతుంది. అలాగే ఏపీ కూడా కమ్యూనిస్టులతో బిఆర్ఎస్ పొత్తుతో ఎన్నికల్లో వెళ్ళుతుంది. కాబట్టి ఏపీలో 2024 లో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని,మరోవైపు చంద్రబాబుతో పొత్తు పెట్టుకుంటే, ఎలాగో కమ్యూనిస్టులు కలిసి వస్తారు. ఈ విధంగా జనసేన, బిఆర్ఎస్, టిడిపి,కమ్యూనిస్టులు కలిసి పోటీ చేసి వైకాపా వ్యతిరేక ఓటును చీలకుండా చేయాలని,పవన్ కళ్యాణ్ ఆలోచన చేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ ఎన్నికలు మరొక ఏడు నెలలు మాత్రమే ఉన్నాయి. అక్కడ కూడా పోటీ చేస్తానని పవన్ చెప్పడం విడ్డూరంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏపీలో ఇంకా 18 నెలలు ఎన్నికల సమయం ఉంది. ఏపీలో ఇప్పటికీ బలంగా లేని జనసేన పార్టీ, తెలంగాణలో పది అసెంబ్లీ స్థానాల్లోను,ఒక ఎంపీ స్థానంలో, పోటీ చేయాలని చెప్పడం కోసమెరుపు. ఏది-ఏమైనా పవన్ కళ్యాణ్ బిజెపితో పొత్తు అంటూనే-బిజెపికి దూరంగా జరుగుతూ,అన్ని పార్టీల చెంతకు దగ్గరగా వెళుతున్నాడు. పొత్తుల గురించి గ్యారెంటీ ఇవ్వడం లేదు. ఎన్నికలకు వారం రోజులు ముందు,పొత్తులు పెట్టుకుంటామని పవన్ కళ్యాణ్ చెబుతుండటం పై రాజకీయ విశ్లేషకులు అవాక్ అవుతున్నారు. నిజమేనా రాజకీయ అవగాహన కలిగిన నాయకులు ఇలా మాట్లాడరని రాజకీయ విశ్లేషకులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ ఏ రాజకీయ పార్టీలతో పొత్తులు పెట్టుకుంటారో,ఎన్ని సీట్లలో పోటీ చేస్తారో,క్లారిటీగా చెప్పాలని-అప్పుడే జనసైనికులు గందరగోళానికి గురికాకుండా వుంటారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జాతీయ రహదారుల అనుసంధానంతో నూజివీడు ప్రగతికి ఉజ్వల భవిష్యత్

### కేంద్ర అనుమతికి ధన్యవాదాలు తెలిపిన బిజెపి నాయకులు



నూజివీడు ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో ప్రధాన జాతీయ రహదారులను నూజివీడుకు అనుసంధానం చేస్తూ తదనుగుణంగా ప్రస్తుత రహదారిని 6 లైనుల రహదారిగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల నూజివీడు బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. శుక్రువారం నూజివీడులో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాజశేఖర్ అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. జిల్లా బిజెపి కోశాధికారి మాటూరి రవికాంత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాజశేఖర్ మాట్లాడుతూ పెదన నుంచి విజయవాడ– కోల్ కొత్త జాతీయ రహదారి నీ కలుపుతూ నూజివీడు మీదుగా విజయవాడ– ఛత్తిస్ ఘడ్ జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ 6 లైన్ల రహదారిని నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు ఆ మేరకు సమగ్ర పథక నివేదికను సిద్ధం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు రావటం సంబంధిత కార్యాచరణకు శ్రీకారమన్నారు. మెట్ట ప్రాంతంగా ఉన్న నూజివీడు నియోజకవర్గం జాతీయ రహదారుల అనుసంధానంతో వ్యవసాయ, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వాణిజ్య పంటలకు ప్రధాన కేంద్రంగా ఉన్న నూజివీడుకు జాతీయ రహదారి సౌకర్యం లభించటం రైతాంగానికి బహుళ ప్రయోజనం కలుగుతుందని రాజశేఖర్ అన్నారు. భారీ ఎత్తున పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. గతంలో స్థానిక బిజెపి నేతలు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య సూచన మేరకు జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి మురళీధరన్ కు జాతీయ రహదారుల అనుసంధాన ఆవశ్యకతపై వినతి పత్రం అందచేశామన్నారు.. ఈ ప్రాంత వాసుల చిరకాల వాంఛ నూజివీడు అభివృద్ధిలో ప్రధాన భాగస్వామ్యం వహించే జాతీయ రహదారి నిర్మాణానికి అనుమతినిచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరి, మురళీధరన్ సహకరించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య, జిల్లా బిజెపి అధ్యక్షుడు సుధాకర్ కృష్ణ లకు బిజెపి నాయకులు ధన్యవాదములు తెలిపారు.

**లిసంస్థాగతంగా పార్టీ బలోపేతం**

నూజివీడు నియోజకవర్గంలో బిజెపిని గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు సమావేశంలో కార్యాచరణ రూపొందించారు. మండల ఇంచార్జ్ ల నియామకం, మండల కార్యవర్గ సమావేశాల నిర్వహణ, స్థానిక సమస్యల గుర్తింపు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాట బాట తదితర అంశాలపై సమావేశంలో నాయకులు చర్చించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాజశేఖర్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బోను అప్పారావు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వై.ఎస్. దొర్రై,బిజెపి జిల్లా కార్యదర్శి శివరాజు వసుంధరదేవి, జిల్లా కోశాధికారి మాటూరి రవికాంత్,జిల్లా కార్యవర్గ సభ్యులు భావరాజు పుల్లారావు, అనమాల నాగేశ్వరరావు, పట్టణ బిజెపి అధ్యక్షుడు దోసపాటి జనార్ధనరావు,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా నాగరాజు,మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్ అలీషా, యువమోర్చ జిల్లా కార్యదర్శి దద్దనాల రవికిశోర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబటి మల్లేశ్వరరావు, పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి మాగంటి వాసు, రెడ్డి మురళీమోహనరావు, అగిరిపల్లి మండల ప్రధాన కార్యదర్శి బట్టా సత్యనారాయణ, సీతారామయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడి పిల్లల నోటి దగ్గర గోరుముద్దలు లాగొద్దు: ఎపిటిఎఫ్ వినతి

గుంటూరు 3 ఫిబ్రవరి ప్రజా పాలన దినపత్రిక ప్రతినిధి కేంద్రం ప్రభుత్వం ఇటివల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వ పాఠశాల లో అట్టహాసంగా ప్రవేశ పెట్టిన మధ్యాహ్న ఁ పథకం నిధులలో 1200 కోట్లు కోత విధించుట వలన గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పేద విద్యార్దులపై తీవ్ర ప్రభావం చూపుతుందనీ,ఈ పథకంలో కోత విధించకుండ పున పరిశీలించి నిధులను కేటాలించాలనీ ఎపిటిఎఫ్ (1938) గుంటూరు జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావు ఒక ప్రకటన కేంద్రం ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఒక్కోక్క విధ్యార్ధికి ఉన్నత పాఠశాల లో 8:57 పై ప్రాధమిక పాఠశాల 5:87లో కేటాయుంచే వారు, కానీ నేడు బడ్జెట్ తక్కువ ఉ ఒడుట సవరించిన బడ్జెట్ వలన ఒక్కొక్కరు విద్యార్థి కి రు:4:95పై మాత్రమే కేటాయుంపులు జరుగుతాయి .కావున విద్యార్దులకు సమీకృత పౌష్టికాహారం ను అందించక పోవుడం జరుగుతుంది. అందువలన విద్యార్దులు ఆరోగ్య సమస్య లతో విద్యార్దులు విద్యాపరంగా వెనుకబడుతారనీ వారు తెలిపారు. కావున కేంద్రం ప్రభుత్వ వెంటనే నిధుల కోతను విరమించుకోవాలని ఎపిటిఎఫ్ నాయుకులు కోరారు.

## వాలంటీర్ వ్యవస్థ అందించిన సేవలను మరువలేనిది: మల్లాది



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్నివిధాలా ముందుకు తీసుకెళ్లాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. శుక్రవారం 23 వ డివిజన్ 98 వ వార్డు సచివాలయ పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి ఆత్మకూరు సుబ్బారావు, కోఆర్డినేటర్ ఒగ్గు విక్కీతో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత దివంగత నేత వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, యామల వారి వీధి, ఆకుల వారి వీధి, పాలపర్తి వారి వీధి, మద్దులపల్లి వారి వీధి, గోపాలరెడ్డి రోడ్డు, పెద్దిబొట్ల వారి వీధి, బీసెంట్ రోడ్డు, గూడవల్లి వారి వీధి, రాజగోపాలచారి వీధులలో విస్తృతంగా పర్యటించి 148 ఇళ్లను సందర్శించారు. కూలీలు, వర్తక వ్యాపారస్తులు ఇలా ప్రతిఒక్కరినీ పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కరోనా సమయంలో రాష్ట్ర ప్రభుత్వం, వాలంటీర్ వ్యవస్థ అందించిన సేవలను మరువలేమని ప్రజలు చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మూడున్నరేళ్ల కాలంలో సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలును బుక్ లెట్ల ద్వారా అంకెలతో సహా లబ్ధిదారులకు వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం డివిజన్లో పెద్దఎత్తున సమస్యలను వదిలివెళ్లిందని మల్లాది విష్ణు అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పరిష్కార మార్గాలను అన్వేషిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, డీఈ రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, సీడీఓ జగదీశ్వరి, నాయకులు చల్లా సుధాకర్, వెన్నం రత్నారావు, పసుమర్తి రాజేష్, కొల్లిపర శ్రీను, వడ్డీ వాసు, అన్సారీ, చాందిని, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ టీవీ కెలాండర్ ను ఆవిష్కరించిన టిడిపి అధినేత.. నారా చంద్రబాబు నాయుడు



పిడుగురాళ్ల... ఫిబ్రవరి03 ప్రజాపాలన... ప్రతినిధి :టిడిపి జాతీయ పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత జతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆధ్వర్యంలో ఎన్ఎస్ టీవీ చానల్ కెలాండర్ ను ఆయన చేతుల మీదగా అవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ టీవీ దిన దినాభివృద్ధి చెందుతూ సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ యాజమాన్యానికి మంచి పేరు ప్రఖ్యాతలు రావాలని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో ఎన్ఎస్ టీవీ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి, యాదవరపు కోటేశ్వరరావు, కృష్ణా జిల్లా కరస్పాండెంట్ కోడూరి వెంకట కృష్ణారావు,అశోక్ కుమార్, పాములు, బ్రహ్మము,సింగ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# 668 కోట్లు.. పోస్ట్ కోవిడ్ లో అతి పెద్ద హిట్!

బాలీవుడ్ వసూళ్ల రికార్డులను తిరగరాస్తోంది షారూక్ ఖాన్ సినిమా లిపఠాన్‌లి. పోస్ట్ కోవిడ్ తర్వాత అయితే ఈ సినిమానే అత్యంత భారీ వసూళ్ల సినిమాగా నిలుస్తోంది. కరోనా లాక్ డౌన్ తెరలు తెరుచుకున్నాకా.. బోలెడన్ని సినిమాలు వచ్చినప్పటికీ ఈ స్థాయిలో వసూళ్లను దక్కించుకున్న సినిమా మరోటి లేదు! పెద్ద హీరోల సినిమాలు రావడం బాక్సాఫీస్ వద్ద సత్తా చూపించలేకపోవడం ఆనవాయితీగా కొనసాగింది. గత ఏడాది భూల్ భులయ్యా, దృశ్యం 2 వంటి సినిమాలు చెప్పుకోదగిన స్థాయి లాభాలను సంపాదించుకున్నాయి. మరోవైపు సౌత్ సినిమాలు బాలీవుడ్ లో సత్తా



చాటుకుంటూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇక బాలీవుడ్ పని అయిపోయిందనేంత స్థాయిలో విశ్లేషణలు సాగాయి. దీనిపై బాలీవుడ్ మూవీ మేకర్లు కూడా వివరణ ఇచ్చుకుంటూ వచ్చారు. బాలీవుడ్ పడిలేచిన కెరటం లా మళ్లీ లేస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తూ వచ్చారు. ఈ పరిస్థితుల్లో షారూక్ సినిమాపై కూడా మరీ భారీ అంచనాలు లేవు! ఈ సినిమా విడుదలకు ముందు రేగిన వివాదాలు దీన్ని వార్తల్లో నిలిపాయి, అంతేకానీ ఈ సినిమా పై అరివీర భయంకర అంచనాలు ఏమీ లేవు. అయినప్పటికీ ఈ సినిమా వసూళ్ల ఊపును అందుకుంది. దీని గ్రాస్ వసూళ్ల మార్కు 668 కోట్ల పై మాటే అని బాక్సాఫీస్ పండితులు అంటున్నారు. ఈ వసూళ్లతో ఈ సినిమా అత్యధిక వసూళ్లను సాధించిన సినిమాల్లో ప్రముఖమైన స్థానాన్ని అందుకుంటోంది. దీని బడ్జెట్ 225 కోట్ల రూపాయలు అని అంచనా. ఇప్పుడు గ్రాస్ వసూళ్ల మార్కుతో ఈ సినిమా బ్రేక్ ఈవెన్ దశను దాటుకుని యశ్ రాజ్ ఫిల్మ్స్ కు లాభాలను అందిస్తూ ఉంది పఠాన్. ఇక డిజిటల్, ఓటీటీ వంటివి కూడా భారీ స్థాయి ధరలే కాబట్టి అవి అదనం. మొత్తానికి బాలీవుడ్ కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది షారూక్ సినిమా.

# సెల్యూట్ టు ఎ మాస్టర్: కమల్ హాసన్



గురువారం రాత్రి తుదిశ్వాస విడిచి భారతీయ చిత్రసీమలో భారీ శూన్యతను మిగిల్చిన ప్రముఖ దర్శకుడు కె విశ్వనాథ్‌కు ప్రపంచవ్యాప్తంగా హృదయపూర్వక నివాళులు వెల్లువెత్తుతున్నాయి. కె విశ్వనాథ్ యొక్క టైమ్‌లెస్ క్లాసిక్స్ అయిన సాగర సంగమం, స్వాతి ముత్యం మరియు శుభ సంకల్పంలో నటించిన నటుడు, దర్శకుడు కమల్ హాసన్ ట్విట్టర్‌లోకి వెళ్లి మరణించిన లెజెండ్‌కు నివాళులర్పించారు. కమల్ తన నివాళులర్పణకు "సెల్యూట్ టు ఎ మాస్టర్" అని క్యాప్షన్ ఇచ్చారు. "కళాతపస్వి కె. విశ్వనాథ్ గారు జీవిత పరమార్థాన్ని మరియు కళ యొక్క అమరత్వాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నారు. అందువల్ల అతని కళ అతని జీవితకాలం, ప్రస్థానానికి మించి జరుపబడుతుంది. అతని కళకు, చిరకాలం జీవించండి" అని కమల్ రాశారు.

# పవన్ పవర్ ఎపిసోడ్ కి సెన్సేషనల్ రెస్పాన్స్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ లు మొదటిసారిగా స్క్రీన్ షేర్ చేసుకొని వచ్చిన మోస్ట్ అవైటెడ్ ఆహా పవర్ ఎపిసోడ్ ఎట్టకేలకి నిన్న రాత్రి నుంచి స్ట్రీమింగ్ కి వచ్చిన సంగతి తెలిసిందే. దీనితో ఈ అవైటెడ్ ఎపిసోడ్ రికార్డు బ్రేకింగ్ వ్యూస్ తో సెన్సేషనల్ రెస్పాన్స్ ని అందుకోవడం ఆసక్తిగా మారింది. ఇలా మొదలైన ఈ ఎపిసోడ్ హవా అయితే ఇప్పుడు మరో సెన్సేషనల్ రెస్పాన్స్ ని కొల్లగొట్టినట్టుగా ఆహా వారు తెలుపుతున్నారు. ఈ బాప్ ఆఫ్ ఆల్ ఎపిసోడ్స్ గా వచ్చిన ఎపిసోడ్ పేరుకి తగ్గట్టుగానే ఆహా లో ఫాస్టెస్ట్ 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ ని క్రాస్ చేసిన ఎపిసోడ్ గా నిలిచి ఆల్ టైం రికార్డు సెట్ చేసిందట. దీనితో పవన్ తన పని తాను చేసుకెళ్ళిపోతున్నారని చెప్పాలి. ఇక ఏ సాలిడ్ ఎపిసోడ్ ఎలాంటి రికార్డులు సెట్ చేస్తుందో చూడాలి.

# ప్రభాస్ ప్లానింగ్ కరెక్ట్ ?


ఉన్నట్లుండి ఓ గ్యాసిప్. ప్రభాస్–నాగ్ అశ్విన్ ల ప్రాజెక్ట్ కే రెండు భాగాలుగా వస్తుంది అంటూ. ఇప్పటికే ఆదిపురుష్ సలార్ వన్.. సలార్ 2..ఆపై ప్రాజెక్ట్ కె వన్..టూ అంటే ఇక పాపం పీపుల్స్ మీడియా సినిమా ఎప్పటికి రావాలి? ప్రాజెక్టుకు ఎంత అవుతుందో జీతాలకు, వడ్డీలకు అంత అవుతుంది. సరే అది వేరే సంగతి. పైగా తరువాత సిద్దార్ధ్ ఆనంద్ సినిమా వుండనే వుంది. 2023 లో రెండు సినిమాలు అనుకుంటే 2024 లో మరో రెండు సినిమాలు అనుకుంటే, 2025 లో ఇంకో రెండు సినిమాలు అన్నమాట. అంటే ప్రభాస్ డైరీ 2026 వరకు ఫుల్. భారీ సినిమాలు, భారీ పెట్టుబడులు, భారీ వ్యయాలతో చేసే సినిమాలు చకచకా విడుదలైతేనే మంచింది. కానీ ప్రభాస్ తన కెరీర్ ను సీరియస్ గా తీసుకుంటున్నారా అన్నది అనుమానం. రాజమౌళి బిల్డ్ చేసిన అద్భుతమైన ఇమేజ్ ప్రభాస్ స్వంతం. 2019లో సాహు..2022 లో రాధేశ్యామ్. రెండు సినిమాలు పూర్తి స్థాయి విజయాలు సాధించలేదు. కానీ ప్రభాస్ కు బలమైన, అపారమైన ఫ్యాన్ బేస్ వుంది. అలాంటపుడు చకచకా ఏడాదికి ఓ సినిమా చేసుకుంటే వేరు. అలా కాకుండా, ఓ భాగమా..రెండు భాగాలా అన్నది క్లారిటీ లేకుండా అరడజను సినిమాలు ఒకేసారి కొంచెం కొంచెం వాయిదాల పద్దతిలో పూర్తి చేయాలని అనుకోవడం సరైనదేనా అన్నది ప్రభాస్ నే ఆలోచించాలి. ప్రభాస్ లెవెల్ స్టార్ ఇలా ఇన్ని సినిమాలు వారం..వారం షెడ్యూలు లెక్కన సినిమాలు చేయడం ఆయన దగ్గర మాత్రమే కనిపిస్తుంది. ఇలా చేసే మరో హీరో అది కూడా ప్రభాస్ రేంజ్ హీరో కనిపించరు. నిజానికి ఆదిపురుష్, సలార్, ప్రాజెక్ట్ కె మూడూ ప్రామిసింగ్ సినిమాలే. కానీ చకచకా ఫినిష్ చేసి విడుదల చేయాల్సి వుంది. సలార్ రెండు భాగాలు అన్నారు. కానీ అధికారికంగా ఇప్పటి వరకు ప్రకటించలేదు. ఫస్ట్ పార్ట్ నే ఇంకా పూర్తి కాలేదు. మరి రెండో భాగం ఎప్పుడో? ఇప్పుడు ప్రాజెక్ట్ కె



రెండు భాగాలు అంటున్నారు. ఆ సినిమా అసలు సగం కూడా పూర్తి కాలేదు. మరి రెండు భాగాలు ఎప్పుడో? రెండు భాగాలు అంటే ఆ స్క్రిప్ట్ వేరు. బాహుబలికి మాత్రమే సాధ్యమైంది. ఇప్పుడు పుష్పకు సాధ్యం కావచ్చు. కానీ సినిమా ఎప్పటికీ పూర్తి కావడం లేదని, రెండు భాగాలు చేసి, ఒక భాగం ముందు వదిలేసి, కమర్షియల్ గా డబ్బులు చేసుకోవచ్చు. నిర్మాత హ్యాపీ నే. కానీ వన్ బై వన్ రెండు భాగాలు వస్తే ఒకలా వుంటుంది. లేకపోతే వేరుగా వుంటుంది. ఈ మధ్యలో వేరే సినిమా వస్తే ఒకలా వుంటుంది. లేదంటే మరోలా వుంటుంది. ఇలా తికమకగా సినిమాలు ప్లాన్ చేయడం కన్నా వన్ బై వన్ సినిమాలు చేస్తూ వెళ్తే అది వేరుగా వుంటుంది. కానీ ఇక్కడ ప్లాన్ చేసేది ప్రభాస్ నే. మరెవరు కాదు. అందుకే ఆయన కెరీర్ కు ఆయనదే బాధ్యత. ఇది కరెక్ట్ నా కాదా అన్నది కాలమే చెప్పాలి.

# విజయ్ ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పిన సమంత

ఖుషి.. విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న సినిమా. ఫస్ట్ టైమ్ అతడి సరసన సమంత హీరోయిన్ గా నటిస్తోంది. అయితే కొన్నాళ్లుగా ఈ సినిమా షూటింగ్ జరగడం లేదు. దీనికి కారణం సమంత. తీవ్రంగా అనారోగ్యం పాలైన సమంత కెమెరాకు దూరమైంది. దీంతో ఆమె ఎప్పుడు కోలుకొని, ఎప్పుడు సెట్స్ పైకి వస్తుందా అని విజయ్ ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూడసాగారు. మొత్తానికి సమంత కోలుకుంది. ఇక సెట్స్ పైకి రావడమే ఆలస్యం అనుకున్న టైమ్ లో విజయ్ ఫ్యాన్స్ కు షాకిచ్చింది. కోలుకున్న తర్వాత ఆమె ఖుషి సినిమా స్టార్ట్ చేయలేదు. సరికదా, అమెజాన్ కు కమిటైన




ఓ వెబ్ సిరీస్ చేయడానికి రెడీ అయింది. ఇవాళ్టి నుంచి ఆ సిరీస్ షూట్ కూడా మొదలైంది. తను మళ్లీ సెట్స్ పైకి వచ్చిన విషయాన్ని సమంత వెల్లడించింది. తన కొత్త వెబ్ సిరీస్ లుక్ ను కూడా రివీల్ చేసింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ రియాక్ట్ అయ్యారు. మరి 'ఖుషి సంగతేంటి' అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమంత వెంటనే రియాక్ట్ అయింది. ఖుషి సినిమా షూటింగ్ లేట్ అవుతున్నందుకు ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పిన సమంత, త్వరలోనే ఆ సినిమా షూటింగ్ స్టార్ట్ అవుతుందని తెలిపింది. ఆ వెంటనే విజయ్ దేవరకొండ కూడా రియాక్ట్ అయ్యాడు. సమంత పునరాగమనం కోసం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నామంటూ ట్వీట్ చేశాడు. కొన్ని రోజుల కిందట ఖుషి దర్శకుడు శివ నిర్వాణ స్పందించాడు. అతి త్వరలోనే సెట్స్ పైకి వస్తామంటూ ప్రకటించాడు. ఇప్పుడు సమంత కూడా డేట్ చెప్పకుండా 'అతి త్వరలో' అంటూ ముగించింది.

# విజయ్ సరసన మరోసారి రష్మిక!

విజయ్ దేవరకొండ–రష్మిక అంటే ఫ్యాన్స్ కు క్రేజీ జంట. డియర్ కామ్రేడ్ తరువాత ఈ జంట మళ్లీ కలిసి తెర మీద కనిపించలేదు. ఇద్దరూ మంచి స్నేహితులే అయినా ఎవరి సినిమాలు వారు చేసుకుంటున్నారు. ఇలాంటి నేపథ్యంలో ఇద్దరినీ మళ్లీ మరోసారి జంటగా తెరమీదకు తీసుకువచ్చే ఆలోచనలు సాగుతున్నాయి. ఇద్దరు నిర్మాతలు ఈ ఆలోచన చేస్తున్నారు. గీత గోవిందం నిర్మించిన బన్నీ వాస్ మళ్లీ అదే మ్యాజిక్ రిపీట్ చేయాలనుకుంటున్నారు. అదే టోటల్ టీమ్ తో గీత గోవిందం సీక్వెల్ ప్లాన్ చేయాలన్నది ఆలోచన. ఈ మేరకు కథ వండుతున్నారు. డిస్కషన్లు సాగుతున్నాయి. ఇదిలా వుంటే జెర్సీ దర్శకుడు గౌతమ్ తిన్ననూరి డైరక్షన్ లో మరో సినిమా సెట్ మీదకు వెళ్లడానికి సిద్దంగా వుంది సితార సంస్థ సినిమా. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరు అన్నది ఇంకా ఫిక్స్ కాలేదు. రష్మిక అయితే ఎలా వుంటుంది అనే ఆలోచన అక్కడా వుంది. అయితే దానికి హీరో విజయ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావాల్సి వుంది. దుబాయ్ నుంచి తిరిగి వచ్చిన తరువాత ఏ విషయం ఫిక్స్ చేస్తారని ఆగారు. ఒకటి రెండు రోజుల్లో రష్మిక వుంటుందా? వేరే హీరోయిన్ నా? అన్నది ఫైనల్ అవుతుంది. సమంత–విజయ్ సినిమా ఖుషీ సినిమా ప్రస్తుతం సెట్ మీద వుంది. దాని తరువాతే ఈ సినిమా వుంటుంది.





Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com